**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 255 | బుధవారం 27- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2/-







## మరింత సులభంగా
## పబ్లిక్ వైఫై: పెమ్మసాని



**న్యూఢిల్లీ, మే 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పీఎం వాణి ద్వారా ప్రతి పౌరుడికీ సులభమైన పబ్లిక్ వైఫై అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో పీఎం వాణి అమలుపై ఉన్నతాధికారులతో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు, ప్రయాణికులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులు సహా ప్రతి ఒక్కరికీ ప్రజా వైఫై కీలక ప్రజా సేవగా మారుతోంద న్నారు. వినియోగదారులకు మరింత సులభతరం చేసేలా ల్యాప్‌టాప్‌లు, ఇతర సెకండరీ పరికరా లకు క్యూఆర్ ఆధారిత లాగిన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మొబైల్ ద్వారా క్యూఆర్ స్కాన్ చేసి సులభంగా ల్యాప్‌టాప్‌ను కనెక్ట్ చేసుకునే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని చెప్పారు. తక్కువ సమయం ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారుల కోసం 15, 30, 60 నిమిషాల స్వల్ప కాల వినియోగ ప్లాన్లు ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. రైల్వే స్టేషన్లు, బస్

2లో




**అమరావతి, మే 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయం, ఆక్వా, పశు సంవర్ధక రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరేలా కొత్త మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యడవోలు సమీపంలో 'కోకో సిటీ' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు జులై నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కడప జిల్లా పులివెందులలో నిర్మాణంలో ఉన్న ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేసినట్లు సీఎం పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత పరిశీలనకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆక్వా రంగానికి ప్రోత్సాహంగా కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపజేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే మత్స్యకారుల సంక్షేమం కోసం 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రైతులు, మత్స్యకారులు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## సీఎం మార్పు లేదు



**న్యూఢిల్లీ, మే 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కాంగ్రెస్ అధిష్టానం మంగళవారంనాడు జరిపిన ఉన్నత స్థాయి సమావేశం ముగిసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, కర్ణాటక ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనతరం కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, కర్ణాటకలో అధికార మార్పిడికి సంబంధించిన అంశంపై సమావేశంలో ఎలాంటి చర్చ జరగలేదన్నారు. త్వరలో జరుగనున్న కర్ణాటక రాజ్యసభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే సమావేశంలో చర్చ జరిగినట్టు చెప్పారు.కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాల్లో ఎలాంటి వాస్తవం లేదు. ఈ సమావేశంలో కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశాలే చర్చించాం. కర్ణాటక నుంచి రాజ్యసభ ఎన్నికలు, కౌన్సిల్ ఎన్నికల్లో

2లో



## ఢిల్లీలో 'అప్నాపన్' పుస్తకావిష్కరణ..
### హాజరైన మంత్రి లోకేశ్

**ఢిల్లీ, మే 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఢిల్లీలో జరిగిన 'అప్నాపన్ మై ఎక్స్‌పీరియెన్సెస్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన ఈ పుస్తకం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తనకు ఉన్న అనుబంధం, అనుభవాల ఆధారంగా రూపొందించారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆవరణలో ఈరోజు (మంగళవారం) ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య

2లో





## ఇది కేవలం ట్రైలర్ మాత్రమే.

**మే 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత్‌లో వైట్ కాలర్ ఉద్యోగాలకు సమీప భవిష్యత్తులో పెద్ద ముప్పు పొంచి ఉందని ప్రముఖ మార్కెట్ నిపుణుడు సౌరభ్ ముఖర్జీయా అన్నారు. మనుషులు చేసే పనులను ఆటోమేట్ చేయడానికి కంపెనీలు పోటీ పడుతున్నందున కోట్ల ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన

2లో

## మెగా డీఎస్సీపై వైసీపీ విషప్రచారం:
### దేవినేని ఉమామహేశ్వరరావు



**అమరావతి, మే 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీపై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మెగా డీఎస్సీ విషయంలో వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేక ఫేక్ ట్వీట్లు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని, భవిష్యత్తులో కూడా అదే విధంగా నిర్వహిస్తామని

2లో

## వైద్య ఆరోగ్యశాఖలో మార్పులు



**అమరావతి, మే 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. వైద్య విద్యా విభాగం డీఎంఈగా డాక్టర్ విష్ణువర్ధన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పదోన్నతి పొందిన 15 మంది ఏడీఎంఈ లకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించింది.ఇక రాష్ట్రంలోని పలు

2లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## మరింత సులభంగా పబ్లిక్ వైఫై: పెమ్మసాని

టెర్మినల్స్, మాల్స్, ప్రజా ప్రదేశాల్లో డిజిటల్ కనెక్టివిటీని మరింత సులభతరం చేయడమే లక్ష్యమన్నారు. పీఎం వాణి హాట్‌స్పాట్‌ల గుర్తింపును మరింత సులభతరం చేసేలా స్టాండర్డ్ నేమింగ్ విధానాన్ని తీసుకు వస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మరింత వేగవంతమైన, సురక్షితమైన, నమ్మకమైన ఇంటర్నెట్ సేవలు అందించేందుకు పీఎం వాణి వ్యవస్థలో సమగ్ర మార్పులు చేపడుతున్నామని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా లక్ష్యాలను అనుగుణంగా దేశంలో ప్రతి పౌరుడికి సులభమైన డిజిటల్ కనెక్టివిటీ అందుబాటులోకి తీసుకురావడమే తమ సంకల్పమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో పీఎం వాణి అమలు వేగవంతం, వినియోగదారుల అనుభవం మెరుగుదల, డిజిటల్ కనెక్టివిటీ విస్తరణ తదితర అంశాలపై అధికారులతో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు.

# సీఎం మార్పు లేదు

అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించాం' అని చెప్పారు. చర్చలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక ఇన్‌చార్జి, తాను పాల్గొన్నట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా రాజ్యసభ సీట్ల ఎన్నికలను ప్రకటించారని, దానిపైనే ఈరోజు చర్చించామని, తక్కినవన్నీ ఊహాగానాలేనని వివరించారు. కాంగ్రెస్ 2023లో కర్ణాటకలో అధికారం చేపట్టినప్పటి నుంచి శివకుమార్‌కు పదోన్నతిపై పలుమార్లు ఆయన వర్గం నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు. అధికారం పంపకాలపై ముఖ్యమంత్రి ఎన్నికకు ముందే ఒక అవగాహన ఉందని నేతలు చెబుతున్నారు. అయితే సిద్ధరామయ్య ఆ వాదనలను తోసిపుచ్చారు. ఐదేళ్లూ తాను అధికారంలో ఉంటానని, అయితే పార్టీ నిర్ణయానికి తాను, శివకుమార్ కట్టుబడి ఉంటామని పలుమార్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లను ఢిల్లీకి రమ్మని పార్టీ అగ్రనాయకత్వం పిలవడంతో నాయకత్వ మార్పిడి అంశం మరోసారి ప్రచారంలోకి వచ్చింది.

## ఢిల్లీలో 'అప్నాపన్' పుస్తకావిష్కరణ.. హాజరైన మంత్రి లోకేశ్

అతిథులుగా హాజరై 'అప్నాపన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నాయకులు, పలువురు సాహితీ ప్రముకులు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా పలువురు జాతీయ నాయకులతో సమావేశమై శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వం, వ్యక్తిత్వం, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధంపై శివరాజ్ సింగ్ చౌహాన్ తన అనుభవాలను ఈ పుస్తకంలో వివరించినట్లు కార్యక్రమంలో ప్రసంగించిన నేతలు చెప్పారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ విషప్రచారం: దేవినేని ఉమామహేశ్వరరావు

దేవినేని ఉమ స్పష్టం చేశారు. నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీకి డీఎస్సీపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ఉపాధ్యాయులను అవమానించిన వైసీపీ నేతలు ముందుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు 220కి పైగా కేసులు వేశారని ఆరోపించారు. రాష్ట్రానికి గత 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, 22 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

'నా తెలుగుదేశం -- నా బాధ్యత'

టీడీపీ మహానాడును విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నాయని దేవినేని ఉమ పేర్కొన్నారు. 'నా తెలుగుదేశం -- నా బాధ్యత' నినాదంతో మహానాడు నిర్వహిస్తున్నామని చెప్పారు. మండుటెండలను కూడా లెక్కచేయకుండా కార్యకర్తలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని వెల్లడించారు. మహానాడు పార్టీ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే కీలక వేదిక అని ఆయన అన్నారు.

అక్రమాలు బయటపడతాయిఈ క్రమంలోనే 'చిన్నప్పన్న' అరెస్టుతో వైసీపీ అక్రమాలు బయటపడుతున్నాయని పేర్కొన్నారు. వందల కోట్ల రూపాయల అక్రమాలు విచారణలో వెలుగులోకి వస్తున్నాయని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్ల రూపాయల దందాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 2004 నుంచి జరిగిన అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటపడతాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు.

## ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్




ఇంటర్నెట్ డెస్క్: రాష్ట్రవ్యాప్తంగా పలు మండలాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు మరణించడంతో ఆయా స్థానాలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆయా స్థానాలకు ఎన్నికలు నిర్వహించి భర్తీ చేయాలని జిల్లాల కలెక్టర్లను ఎన్నికల కమిషన్ ఆదేశించింది. జూన్ 4న పోలింగ్ జరిపి, వెంటనే ఫలితాలు ప్రకటించాలని సూచించింది.

## వైద్య ఆరోగ్యశాఖలో మార్పులు

ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో కూడా కొత్త నియామకాలు చేపట్టింది. నలుగురు కొత్త ప్రిన్సిపల్స్‌తో పాటు తొమ్మిది మంది కొత్త సూపరింటెండెంట్‌లను ప్రభుత్వం నియమించింది. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రఘునందన్‌ను నియమించగా, కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా డాక్టర్ పి. ఉషాకిరణ్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ మార్పులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపినట్లు సమాచారం.

## ఇది కేవలం ట్రైలర్ మాత్రమే.

హెచ్చరించారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన సౌరభ్.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం గురించి మాట్లాడారు ఏఐ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కోట్ల మంది వైట్ కాలర్ ఉద్యోగాలు కనుమరుగవుతాయని సౌరభ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం టెక్ రంగంలో కనిపిస్తున్న ఉద్యోగ కోతలు కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు ప్రభావం ఇంకా ముందుందని ఆయన వ్యాఖ్యానించారు. 2030 నాటికి భారత్‌లో సుమారు 1.8 కోట్ల ఉద్యోగాలు ఏఐ కారణంగా కనుమరుగవుతాయన్నారు. కొత్తగా కేవలం 30 లక్షల టెక్ ఉద్యోగాలే వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో దాదాపు 1.5 కోట్ల ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు

ప్రస్తుతం ఏఐ కోడింగ్, డిజిటల్ టాస్క్‌లలో మానవ వనరుల అవసరం దాదాపు 50 శాతానికి పడిపోయిందని మరో రెండు, మూడు సంవత్సరాల్లో ఇది 90 నుంచి 100 శాతం వరకు చేరవచ్చని ఆయన అన్నారు. అప్పుడు పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతలు ప్రారంభమవుతాయని హెచ్చరించారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఐ ఎస్సై



**పెద్దవడుగూరు, మే 26 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల ప్రజలకు, ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదినం సందర్భంగా పెద్దవడుగూరు, సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రామసుబ్బయ్య, ఎస్ ఐ ఆంజనేయులు, మాట్లాడుతూ త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో పెద్దవడుగూరు మండల ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## ఆసుపత్రిలో ఉక్కపోతకు చెక్. ఎమ్మెల్యే చర్యలు

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి : జి.ఎం.కె.)**– పెరుగుతున్న ఎండల తీవ్రతతో ప్రజలు అల్లాడిపోతున్న వేళ నరసరావుపేట లింగంగుంట్ల ఏరియా ఆసుపత్రిలోని కాన్పుల వార్డులో నవజాత శిశువులు,బాలింతలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు వెంటనే స్పందించారు.

సమాచారం అందుకున్న వెంటనే ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే కాన్పుల గది, నవజాత శిశువుల సంరక్షణ వార్డులను పరిశీలించారు.అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించిన ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు అధిక వేడి కారణంగా అసౌకర్యానికి గురవుతున్నారని తెలుసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.యుద్ధ ప్రాతిపదికన 10 ఎయిర్ కండీషనర్లను ఏర్పాటు చేయించి వాటి అమరిక పనులను స్వయంగా పర్యవేక్షించారు.కేవలం ఆదేశాలు ఇచ్చి వెళ్లిపోకుండా ప్రతి వార్డులో ఏసీలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలించారు. అవసరమైన చోట్ల అదనపు ఫ్యాన్లు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యత అని తెలిపారు.ముఖ్యంగా నవజాత శిశువులు, బాలింతల ఆరోగ్య విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎమ్మెల్యే తక్షణ స్పందనపై బాలింతల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో వెంటనే స్పందించి ఏసీలు ఏర్పాటు చేయించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ సేవా దృక్పథంతో ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే అరవింద బాబు పై స్థానికులు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.






# పెద్దవడుగూరులో టీడీపీ వర్చువల్ మహానాడు

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

**పెద్దవడుగూరు మే 26 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నేడు (బుధవారం) నిర్వహించనున్న 'పసుపు పండగ మహానాడు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ ముఖ్య నాయకులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన పెద్దవడుగూరు మండలంలో వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు వేర్వేరు ప్రాంతాలలో (క్లస్టర్లుగా) జరగనుంది. క్లస్టర్–1 వేదికగా బ్లూమూన్ హోటల్, క్లస్టర్–2 వేదికగా పెద్దవడుగూరులోని జెసి ఫంక్షన్ హాల్‌ను నిర్ణయించారు. కావున పెద్దవడుగూరు మండల పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా తమ మెడలో టీడీపీ సభ్యత్వ కార్డులను ధరించి, సకాలంలో హాజరై ఈ వర్చువల్ మహానాడును జయప్రదం చేయాలని కోరారు...

## చెరువును తలపిస్తున్న రోడ్డు. పురపాలక సిబ్బంది నిర్లక్ష్యం.

### 20 రోజులుగా మురుగు సమస్య. నరకయాతన పడుతున్న ప్రజలు



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి:జి.ఎం.కె.)**– పట్టణంలోని 24వ వార్డు పాత సమితి ఆఫీస్ రోడ్డు పరిధిలోని సోఫాల బజారులో మురుగు కాలువలు మూసుకుపోవడంతో రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 20 రోజులుగా సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు రోడ్డంతా వ్యాపించడంతో రహదారి పూర్తిగా చెరువును తలపిస్తోంది. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ మురుగు నీటిలోనే ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు.రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని జారి పడే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రాంత ప్రజలు పలుమార్లు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. కొంతమంది అధికారులు వచ్చి పరిశీలించినా పనులు మాత్రం ప్రారంభం కాలేదని చెబుతున్నారు. సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని మహిళలు చెబుతున్నారు. చిన్నపిల్లలు,వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.వర్షాలు ప్రారంభమయ్యే ముందు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా శుభ్రపరిచి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా రెవెన్యూ సేవలు- పనుల్లో జాప్యం వద్దు.

## రైతులకు వెంటనే పాసు పుస్తకాలు ఇవ్వండి: ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహ.



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి : జి.ఎం.కె.)–పల్నాడు జిల్లాలో రైతులకు రెవెన్యూ సేవలు వేగంగా,పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సిన్హా అధికారులను ఆదేశించారు. మ్యుటేషన్ ప్రక్రియ, రీసర్వే పనులు, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీపై సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న భూ రికార్డుల నవీకరణ పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ రైతులకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని తెలిపారు.రీ సర్వే ప్రక్రియలో గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తూ భూ యజమానుల అభ్యంతరాలను వెంటనే పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.సర్వే పనుల్లో సాంకేతిక లోపాలు లేకుండా సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొన్నారు.పట్టాదారు పాసు పుస్తకాలు ఆలస్యమైతే రైతులకు బ్యాంకు రుణాలు, పంట పెట్టుబడులు, ప్రభుత్వ పథకాల లబ్ధిలో ఇబ్బందులు తలెత్తుతాయని ఆమె అన్నారు.అందువల్ల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అర్హులైన ప్రతి రైతుకూ త్వరితగతిన పాసు పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రికార్డుల్లో పొరపాట్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి స్పందనాత్మకంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లు,సర్వే విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బక్రీద్ ముందు అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం.

## పల్నాడులో 20 చెక్‌పోస్టులు.. డ్రోన్ నిఘాతో ప్రత్యేక తనిఖీలు



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి : జి.ఎం.కె.)–రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలు, సామాజిక సామరస్యం, జంతు సంక్షేమ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గోవుల అక్రమ రవాణా, గోవధ,జంతుహింస, అనుమతులు లేని వధశాలల నిర్వహణ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగుతుందని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా సుమారు 20 ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీసు,రెవెన్యూ, వెటర్నరీ,యానిమల్ హస్బెండరీ శాఖల ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ తనిఖీలు మే 27వ తేది నుంచి మే 28 అర్ధరాత్రి వరకు నిరంతరాయంగా కొనసాగనున్నాయని పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు.చర్యల్లో భాగంగా అనుమానం ఉన్న వాహనాలను ఆపి పత్రాలు, అనుమతులను పరిశీలించనున్నారు. చట్టవిరుద్ధ రవాణా నిర్ధారణ అయితే వెంటనే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.జిల్లా సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాలు, రహస్య దారులపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలు పర్యటిస్తూ అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా కొనసాగిస్తాయని తెలిపారు.సీసీ కెమెరాలు,డ్రోన్లు, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థల సహాయంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు ఎస్పీ తెలిపారు.సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు, మత విద్వేషాలకు దారితీసే వ్యాఖ్యలు చేసిన వారిపై సైబర్ నిఘా ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులతో సమావేశమై సామరస్య వాతావరణం కొనసాగించేందుకు సహకారం కోరినట్లు పేర్కొన్నారు.గోవుల అక్రమ రవాణా లేదా అనుమతి లేని వధశాలలపై సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసు శాఖకు సహకరించాలని జిల్లాలో శాంతి భద్రతలు,సామాజిక సామరస్యం కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ బి.కృష్ణారావు పిలుపునిచ్చారు.

## బాల్య వివాహాల వల్ల తల్లి బిడ్డలకు అనారోగ్యం

: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : **బాల్యవివాహాలు చేయడం** ద్వారా తల్లి బిడ్డ అనారోగ్యంతో ఇబ్బందులకు గురవుతారని ఏఎన్ఎం వరమ్మ అన్నారు. ఐసిడిఎస్ క్రోసూరు పరిధిలోని పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో మైనర్ బాలికలకు అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు. సూపర్వైజర్ పెదహిమాంబి పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన తర్వాతే బాలికలకు యుక్త వయసు వస్తుందని అప్పుడే పెళ్లి చేయాలన్నారు. ఒకవేళ బలవంతంగా పెళ్లి చేస్తే తల్లిదండ్రులు శిక్షార్హులు అవతారన్నారు.

# దళిత మహిళను వేధించిన ముస్లిం యువకున్ని ఎన్కౌంటర్ చెయ్యాలి.

**ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా ..**



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:– నాగర్ కర్నూల్ జిల్లా తోటపల్లి గగ్రామానికి చెందిన ఒక దళిత మహాలను ప్రేమ పేరుతో బెదిరించి,శారీరకంగా వాడుకొని, భౌతిక దాడులు చేస్తూ ఉన్మాది గా మారిన ఒక ముస్లిం యువకిని చేతిలో మోసపోయిన దళిత అమ్మాయి ని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులు తోటపల్లి గ్రామం లో బాధిత మహిళ ఇంటికెళ్లి పరామర్శించడం జరిగింది.బాధిత మహిళ చెప్పిన విషయాన్నీ బట్టి మొదటి నుండి కూడా కేసు ను నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారు. తను చెప్పిన ప్రకారం కేసు బుక్ చెయ్యకుండా పోలీస్ వాళ్ళు, వాళ్లకు తోసింది రాసుకొని నిందితుణ్ణి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులతో బాధిత మహిళా వాపోయింది. కాబట్టి ఇప్పటికైనా బాధిత మహిళా ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం కేసు కట్టి, కఠినమైన చట్టాలను జోడించి ఎప్పటికి బెయిల్ రాకుండా చూడాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా పోలీస్ శాఖ ను కోరడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తి బాధిత మహిళా కుటుంబం పై ఒత్తిడి తెచ్చారని బాధిత మహిళా వివరించింది.బాధిత మహిళా భయం, భయం గా గడుపుతుంది. ఆమె కు, ఆమె కుటుంబానికి ప్రాణ హాని ఉంది కాబట్టి, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని, మరియు దళిత సంఘాలు, నాగర్ కర్నూల్ ఎంపీ, కల్వకుర్తి ఎమ్మెల్యే బాధిత కుటుంబం ను కలిసి వారికి మనోధైర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ ఆర్ పి ఎస్ కల్వకుర్తి ఇంచార్జి బోయినపల్లి కృష్ణ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్, జిల్లా నాయకులు దుబ్బ మహేష్, అంతటి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

# నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో ఐవిఆర్ఎస్ సర్వే వేడి.

## ప్రజల మాటే ప్రామాణికంగా ముందుకు వెళ్తున్న టీడీపీ.

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి : జి.ఎం.కె.)– నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని ప్రజాప్రతినిధుల పనితీరుపై తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నిర్వహిస్తున్న ఐ వి ఆర్ ఎస్ సర్వే రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఆటోమేటెడ్ ఫోన్ కాల్స్ వెళ్తుండగా ప్రజాప్రతినిధుల పనితీరుపై ప్రజాభిప్రాయాలను సేకరిస్తున్నారు. పనితీరు బాగుంది, పర్వాలేదు,బాగాలేదు" అనే మూడు ఎంపికల ద్వారా స్పందనలు నమోదు చేస్తున్నట్లు సమాచారం.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధుల పనితీరుపై పార్టీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో ఈ సర్వేకు ప్రాధాన్యం ఏర్పడింది.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,ప్రజలకు అందుబాటు,అభివృద్ధి కార్యక్రమాలు,పార్టీ కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాల ఆధారంగా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే స్పందనలను కూడా ప్రత్యేకంగా విశ్లేషిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 27,28 తేదీల్లో జరగనున్న టీడీపీ మహానాడు సమావేశాల్లో ఈ సర్వే ఫలితాలపై చర్చ జరిగే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పార్టీ అధినేత నారా.చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రజాప్రతినిధుల పనితీరుపై సమీక్ష నిర్వహించి మెరుగైన పనితీరు కనబరిచిన వారికి ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు, వెనుకబడిన నేతలకు సూచనలు చేసే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా ఈ సర్వే ఫలితాలు భవిష్యత్తులో పార్టీ రాజకీయ వ్యూహాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నియోజకవర్గ స్థాయిలో ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకొని వచ్చే ఎన్నికలలో పార్టీ బలాబలాలను అంచనా వేసేందుకు టీడీపీ ఈ సర్వేలను వినియోగిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.అలాగే ప్రజల్లో అసంతృప్తి ఉన్న అంశాలు,అభివృద్ధి పనుల పురోగతి, స్థానిక సమస్యల పరిష్కారంపై కూడా ఈ సర్వే ద్వారా స్పష్టమైన అవగాహన పొందేందుకు పార్టీ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మహానాడు సమావేశాలకు ముందు నిర్వహిస్తున్న ఈ సర్వే ప్రక్రియకు రాజకీయంగా ప్రాధాన్యం పెరగడంతో నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది.

# 6502 పనుల పూర్తికి జల వనరుల శాఖ ఉత్తర్వులు



మే 26 క్రైమ్ కౌంటర్ న్యూస్):షార్ట్ టెండర్ల ద్వారా కాలువ మరమ్మతు పనులను పూర్తి చేయాలని జలవనరుల శాఖ నిర్ణయించింది. రూ. పది లక్షల విలువైన పనులను నామినేషన్ పద్ధతిపై సాగునీటి సంఘాల సమాఖ్యలు చేస్తున్నాయి. రూ.10 లక్షల కంటే ఎక్కువ విలువైన పనులు 6502 ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఈ పనులను వానాకాలంలోగా పూర్తి చేయడం ద్వారా ప్రతి ఎకరాకూ నీరందించవచ్చని ఇటీవల నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈమేరకు షార్ట్‌టెండర్ (ఏడు రోజుల్లోపు టెండర్ ఖరారు చేసేవి) పిలిచి పనులు అప్పగించాలని జల వనరుల శాఖ నిర్ణయించింది. షార్ట్‌టెండర్ల ద్వారా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు.

# చింతాడ ఆనంద్ మాదిగ కుల సర్టిఫికెట్ రద్దుపై ప్రభుత్వం స్టే ఇవ్వాలి: నీలం నాగేంద్రరావు

**బాపట్ల, మే 26, (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా కలెక్టర్ రద్దు చేసిన చింతాడ ఆనంద్ మాదిగ పాస్టర్ కుల ధ్రువీకరణ పత్రంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్టే ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం బాపట్ల కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

మోడీ, చంద్రబాబు ఆశీస్సులతో మాల--మాదిగలను వర్గీకరణ పేరుతో చీల్చారని ఆయన ఆరోపించారు. చింతాడ ఆనంద్ మాదిగ క్రిస్టియన్ పాస్టర్ కుల సర్టిఫికెట్ రద్దు అంశంలో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకుని స్టే ఇవ్వాలని కోరారు. క్రైస్తవ మతం స్వీకరించిన ఎస్సీలకు కూడా ఎస్సీ హోదా కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాలని మందకృష్ణ మాదిగను కోరారు.

1980 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పేరుతో క్రైస్తవ మతం స్వీకరించిన ఎస్సీలను బీసీ (సి)లుగా పరిగణించడం అన్యాయమని నీలం నాగేంద్రరావు విమర్శించారు. క్రైస్తవ మతం స్వీకరించిన ఎస్టీలకు ఎస్టీ రిజర్వేషన్లు వర్తిస్తుండగా, ఎస్సీలకు మాత్రం వర్తించకపోవడం మనువాద విధానానికి నిదర్శనమన్నారు.

కాలేకర్, రంగనాథ మిశ్రా కమిషన్లు ఏర్పాటు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం చూపలేదని, ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నియమించిన కేజీ బాలకృష్ణ కమిషన్ నివేదిక కూడా ఇంకా వెలువడలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు అమలు విషయంలో ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పులు వచ్చినప్పటికీ దేశంలోని రాష్ట్రాలు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబులు పోటీ పడి మాల--మాదిగలను విభజించారని ఆరోపించారు.



బాపట్ల జిల్లా ఏర్పడి నాలుగేళ్లు అయినప్పటికీ కర్లపాలెం మండలానికి చెందిన యానాది యువకుడు చల్లా రామయ్య హత్య కేసులో బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరగలేదన్నారు. అలాగే చీరాల మండలం తోటవారిపాలెంకు చెందిన సురేంద్ర హత్య కేసులో కూడా బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరమైన సహాయం అందలేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు గుదే రాజారావు, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు దారా బాబురావు, మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి సేలం రోజన్ బాబు, జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, పెయ్యాల తిరుపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లికి ఘనంగా పూజలు.!!

**పామిడి, మే 26 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పామిడి, మండలం ఓబులాపురం గ్రామం లో మంగళవారం శ్రీ పెద్దమ్మతల్లి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ చేసి తీర్థ ప్రసాదం అందజేసి ఆకు పూజ కట్టించి పూజలు తీర్థప్రసాదాలు అందజేసినారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జనసాహితి ముగింపు సభలో వక్తల పిలుపు.. నూతన కార్యవర్గం ఎన్నిక




**మే 26 క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జన సాహితి 13 వ మహాసభలు సోమవారం ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా రచయితలు, కళాకారులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అభ్యుదయవాదులు ఈ సభలకు తరలివచ్చారు. సమకాలీన, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులపై లోతుగా చర్చించారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించాలని, ప్రజాస్వామ్య, లౌకిక విలువలపై పోరాటం చేయాలని నిర్ణయించారు. కార్మిక, రైతు, కూలీల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని.., స్త్రీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల హక్కుల రక్షణకు ఉద్యమించాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, మాతృభాషలోనే విద్య, పరిపాలన అందించాలని తదితర తీర్మానాలను ఆమోదించారు. అమెరికాకు వ్యతిరేకంగా శ్రీకాకుళం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ముగింపు సభలో జనసాహితీ నూతన రాష్ట్ర కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దివికుమార్, అధ్యక్షులుగా పీఎస్ నాగరాజు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ భట్టు లక్ష్మీనారాయణ, డాక్టర్ బి.అరుణ, ప్రధాన కార్యదర్శిగా ఆశ, సహాయ కార్యదర్శులుగా ఓవీవీఎస్ రామకృష్ణ, ప్రసన్న, కోశాధికారిగా వేములపల్లి రాధిక ఎన్నికయ్యారు.

## తోపుదుర్తి రాజారెడ్డి అరెస్ట్



**రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత సంవత్సరం అనుమానాస్పద స్థితిలో తోపుదుర్తి మహేశ్వరరెడ్డి మృతిచెందిన విషయం తెలిసిందే.**

**మే 26 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత సంవత్సరం అనుమానాస్పద స్థితిలో తోపుదుర్తి మహేశ్వరరెడ్డి మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే, మహేశ్వరరెడ్డిని తోపుదుర్తి సోదరులే హత్య చేశారంటూ ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తోపుదుర్తి రాజారెడ్డిపై ఎస్పీ జగదీశ్‌కు ఫిర్యాదు చేశారు మహేశ్వరరెడ్డి తండ్రి మల్లారెడ్డి. 'గత సంవత్సరం అనంతపురం రూరల్ మండలంలోని తాటిచెర్ల తోపుదుర్తి రాజారెడ్డి, తోపుదుర్తి చందు బెదిరించి మా కుమారుడు మహేశ్వరరెడ్డిని హత్య చేసి రైల్వేట్రాక్‌పై పడవేశారు' అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు మల్లారెడ్డి. ఈ కేసును పోలీసులు పట్టించుకోవడంలేదంటూ ఎస్పీ జగదీశ్‌కు చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు మహేశ్వరరెడ్డి తండ్రి మల్లారెడ్డి. ఆధారాలు ఇచ్చి ఏడాది అవుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని మల్లారెడ్డి ప్రశ్నించారు. దీంతో తోపుదుర్తి సోదరులపై కేసు నమోదు చేశారు అనంతపురం రూరల్ పోలీసులు. మహేశ్వరరెడ్డిని బెదిరించిన కేసులో తోపుదుర్తి సోదరులతో పాటు తోపుదుర్తి గ్రామానికి చెందిన మరో ఐదుగురి ప్రమేయం ఉందని మల్లారెడ్డి చెబుతున్నారు. ఈ క్రమంలోనే తోపుదుర్తి రాజారెడ్డిని అరెస్ట్ చేసి అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

రాజారెడ్డి బెదిరింపులతోనే మహేశ్వరరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు: డీఎస్పీ శ్రీనివాసులు

తోపుదుర్తి రాజారెడ్డి అరెస్టుపై అనంతపురం రూరల్ డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడారు. తోపుదుర్తి రాజారెడ్డి బెదిరింపులతోనే మహేశ్వరరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రాజారెడ్డి బెదిరింపులకు సంబంధించిన ఆడియో, వీడియోలు ఉన్నాయని వెల్లడించారు. మహేశ్వరరెడ్డి ఫోన్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామని చెప్పుకొచ్చారు. మహేశ్వరరెడ్డి ఆత్మహత్య వెనుక రాజారెడ్డి ప్రమేయం ఉందంటూ ఆయన తండ్రి మల్లారెడ్డి ఫిర్యాదు చేశారని ప్రస్తావించారు. ఈ ఫిర్యాదు మేరకు సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. ఈ నేపథ్యంలోనే తోపుదుర్తి రాజారెడ్డి బెదిరింపులకు సంబంధించిన ఆడియో, వీడియో కాల్స్ వెలుగులోకి వచ్చాయని అన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా సెక్షన్స్ మార్చి విచారణ చేస్తున్నామని తెలిపారు. ఈ కేసులో తోపుదుర్తి రాజారెడ్డితో పాటు జయపాల్ రెడ్డిని అరెస్ట్ చేశామని డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు.

14 రోజుల పాటు రిమాండ్..

తోపుదుర్తి ఉమామహేశ్వరరెడ్డి అనుమానాస్పద మృతి కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఉమామహేశ్వరరెడ్డి అనుమానాస్పద మృతి కేసును హత్యకేసుగా మార్చారు అనంతపురం రూరల్ పోలీసులు. ఈ కేసులో అరెస్ట్ చేసిన తోపుదుర్తి రాజశేఖరరెడ్డి, జైపాల్‌రెడ్డిలని మేజిస్ట్రేట్ ఎదుట పోలీసులు హాజరపరిచారు. 14 రోజుల పాటు మేజిస్ట్రేట్ వారికి రిమాండ్ విధించారు.

## దిగువ కోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని స్పష్టీకరణ

**మే 26 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆస్తి పంపకాల వివాదంలో డీఎన్ఏ పరీక్షకు ఆదేశించేందుకు హైకోర్టు నిరాకరించింది. పితృత్వ నిరూపణకు డీఎన్ఏ పరీక్షను ఓ సాధనంగా ఉపయోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు ఇటీవల తీర్పు ఇచ్చా రు. విజయనగరం జిల్లాకు చెందిన ఎస్.నరసయ్యరెడ్డిపై దింగు కనక మహాలక్ష్మి ఆస్తి పంపకాల కోసం పార్టిషన్ సూట్ దాఖలు చేశారు. అయితే కనక మహాలక్ష్మి తన కుమార్తె కాదని, తన అన్నయ్య కుమార్తె అని, నిజానిజాలు తేల్చేందుకు డీఎన్ఏ పరీక్ష జరపాలని కోరుతూ నరసయ్యరెడ్డి ఈ పార్టిషన్ సూట్‌లో అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. నరసయ్య అభ్యర్థనను తిరస్కరిస్తూ ఈ ఏడాది జనవరి 9న విజయనగరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నరసయ్యరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయమూర్తి.. డీఎన్ఏ పరీక్షల విషయంలో పిల్లల హక్కుల సంరక్షణకు సుప్రీంకోర్టు, హైకోర్టు గతంలో తీర్పులు ఇచ్చాయని గుర్తు చేశారు. పిల్లలకు డీఎన్ఏ పరీక్ష నిర్వహించాలా? వద్దా? అనేది పిల్లల కోణం నుంచిచూడాలి తప్ప తల్లిదండ్రుల కోణం నుంచి కాదన్నారు. ఎవిడెన్స్ యాక్ట్‌లోని సెక్షన్ 112 ప్రకారం అత్యంత బలమైన కారణం ఉంటే తప్ప పిల్లలకు డీఎన్ఏ పరీక్షకు నిర్వహించడానికి వీల్లేదని, పరీక్ష ద్వారా పిల్లల ప్రతిష్ఠ, సమాజంలో వారి హోదా దెబ్బతినే ప్రమాదం ఉందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పిందని గుర్తుచేశారు. మహాలక్ష్మి తన కుమార్తె కాదని




నిరూపించడానికి ఇతర మార్గాలను అనుసరించాలి తప్ప డీఎన్ఏ పరీక్ష కోరడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. నరసయ్యరెడ్డి అభ్యర్థనను నిరాకరిస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు న్యాయమూర్తి సమర్థించారు. సివిల్ రివిజన్ పిటిషన్‌ను కొట్టివేశారు. నరసయ్యరెడ్డికి రూ. 3 వేలు జరిమానా విధిస్తూ, ఈ మొత్తాన్ని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని స్పష్టం చేశారు. జరిమానా చెల్లించని పక్షంలో పిటిషనర్‌ను సివిల్ జైలుకు పంపించాలని విజయనగరం కోర్టును ఆదేశించారు.

## హరిరామజోగయ్య కొడుకుపై అనంత శ్రీరామ్ ఫిర్యాదు

**మే 26 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తన తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని.. తగిన రక్షణ కల్పించాలని గేయ రచయిత అనంత శ్రీరామ్ అధికారులను ఆశ్రయించారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం దొడ్డిపట్లలో తమ ఐదు సెంట్ల ఉమ్మడి స్థలాన్ని ఆక్రమించారంటూ, సోమవారం తన తండ్రి చేగొండి వీర వెంకట సత్యనారాయణమూర్తితో కలిసి భీమవరం కలెక్టర్, ఎస్పీలకు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం స్థల వివాదం కోర్టులో ఉండగా, చేగొండి హరిరామజోగయ్య కుమారుడు సూర్యప్రకాశ్ ఈ స్థలం విషయమై తమను మానసిక హింసకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే.. 'ఆ ఐదు సెంట్ల వివాదాస్పద భూమిపై అనంత శ్రీరామ్‌కు ఏ హక్కూ లేదు' అని సూర్యప్రకాశ్ ఆరోపించారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

ప్రకాశం సంపుటి : 02 సంచిక : 175 బుధవారం 27- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## బక్రీద్ పండుగ నేపథ్యంలో మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపులపై ప్రకాశం, మార్కాపురం జిల్లాల పోలీసులు ప్రత్యేక నిఘా



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ఉమ్మడి ప్రకాశం జిల్లా....**మూగజీవాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. 53 ప్రత్యేక బృందాల ఏర్పాటు,

రాబోవు బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాలలో ఎటువంటి మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపులు జరగకుండా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ , తెలిపారు.

ఈ నేపథ్యంలో ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల స్థాయిలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ,ని ను నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ మరియు ఇతర సంబంధిత శాఖలతో కలిసి ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటుచేసి జిల్లావ్యాప్తంగా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా సరిహద్దు ప్రాంతాలు, చెక్‌పోస్టులు, టోల్ గేట్స్, ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అనుమానాస్పద వాహనాలను పూర్తిగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధంగా మూగజీవాలను తరలించడం, అనుమతులు లేకుండా రవాణా చేయడం, జంతు హింసకు పాల్పడడం

## కత్తులవాని పల్లెలో కార్డెన్ సర్చ్ నిర్వహణ..



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**కొమరోలు మండలం కత్తులవానిపల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, ఎస్సై నాగరాజు పోలీసు సిబ్బందితో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని పరిశీలించి 8 వాహనాలకు జరిమానా విధించారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి అనుమానిత వ్యక్తులు గ్రామాలలోకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ రామకోటయ్య గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు

## జీడీపీ మట్టి కట్టకు మరమ్మతులు చేపట్టాలి

**క్రైం కౌంటర్ న్యూస్,మే 26:**s గాజులదిన్నె ప్రాజెక్టు(జీడీపీ) మట్టి కట్టను ప్రభుత్వం వెంటనే మరమ్మతు లు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గాజులదిన్నె ప్రాజెక్టును సీపీఐ నాయకులతో పాటు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, భాస్కర్ పరిశీలించారు. గిడ్డయ్య మాట్లాడుతూ 25వేల ఎకరాలకు సాగునీరు దాదాపు 125 గ్రామాలకు తాగునీరు అందించే పశ్చిమ ప్రాంతవాసుల జలజీవ నాడి అయిన జీడీపీ నేడు మట్టికట్ట కోతకు గురై ప్రమాదకర స్థితిలో ఉ ండటం ఆందోళన కలిగించే విష యమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో 4.5 టీఎంసీ సామర్థ్యం నుంచి 5.5 టీఎంసీ సామర్థ్యంకు పెంచేందుకు చేపట్టిన పనులలో కాంట్రాక్టర్ నాణ్యత చేపట్టక పోవడం దీనికి తోడు అధికారులు పర్యవేక్షణ లేక పోవడం కారణంగా ప్రాజెక్టు ప్రదాన మట్టి కట్ట కోతకు గురైందన్నారు. ప్రాజెక్టులో జరిగిన నాసిరకం పనులపై కలెక్టర్, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల క్రిష్ణమనాయుడికి ఫిర్యాదు చేస్తామని సీపీఐ జిల్లా నాయకులు తెలిపారు. అవసరమైతే ప్రాజెక్టు పరిరక్షణకోసం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్య మాలు చేపడతామన్నారు. మద్దిలేటినా యుడు, మండల కార్యదర్శి శ్రీరాములు, శివరామాంజి, ఏఐటీయూసీ తాలుకా నాయకులు గణేష్, రైతు సంఘం నాయకులు మాలిక్, యూనుష్, నాగప్ప, జయరామ్, నల్లారెడ్డి పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....**బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ రాజేష్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు...

ఈ సమావేశంలో బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా ప్రభుత్వం మరియు న్యాయస్థానాల మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ముస్లిం పెద్దలకు సీఐ సూచించారు...

అలాగే ముస్లిం పెద్దలు తమ వంతుగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నిషేధిత జంతువుల వధకు దూరంగా ఉండాలని, పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన కోరారు...

సామాజిక సామరస్యాన్ని కాపాడుతూ.. ఎలాంటి అపోహలు, వివాదాలకు తావులేకుండా అందరూ సహకరించాలని సిఐ రాజేష్ ముస్లిం పెద్దలను కోరారు...

ఇందుకు ముస్లిం పెద్దలు పూర్తిగా ప్రభుత్వానికి సహోకరిస్తామని తెలిపారు...

ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ సూపాల్గొన్నారు..రెడ్డి రాజేష్,ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు ...

## భవన కార్మికుల ముసుగులో దొంగతనాలు,





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** భవన కార్మికుల ముసుగులో దొంగతనాలు, పక్క వ్యూహంతో దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు, ప్రశంసించిన డి.ఎస్.పి మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలం పోలీసులు ముగ్గురు వ్యక్తులను దొంగతనం కేసులో అదుపులోకి తీసుకున్నారు.వీరు భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తామని నమ్మించి దొంగతనానికి పాల్పడ్డారు. ఈరోజు మంగళవారం కంభం సర్కిల్ పోలీస్ స్టేషన్ లో మార్కాపురం డిఎస్పి యు నాగరాజు వివరాలు వెల్లడించారు. ఈనెల 10వ తేదీన అర్ధవీడు మండలం గన్నేపల్లి గ్రామాల్లో సురేష్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో వీరిని అరెస్టు చేశామని, మీరు నుండి ఒడి 120 గ్రాముల బంగారం 50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి తెలిపారు. పకడ్బందీగా కొన్ని రోజుల్లోనే కేసులు ఛేదించిన పోలీసులను డిఎస్పి అభినందించారు. మరియు వారికి రివార్డులు అందించారు.....

## హడావుడిగా ఓఅండ్ఎం పనులు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 26:**కాల్వల పనులకు నిధుల మంజూరు ఆల స్యం కావడంతో పనులపై ప్రతిష్టంభన నెల కొంది. నీటి విడుదల సమయం సమీపిస్తుం డడంతో సాగునీటి సంఘాలు, అధికారులు ఉరుకులు.. పరుగులు పెడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఓఅండ్ఎం కింద 248 పనులకు రూ. 15 కోట్లు నిధులు మంజూరయ్యాయి. సాగునీటి సంఘాల ద్వారా మేజర్ డ్రెయిన్లు, కాల్వల్లో పూడికలు తీయడంతో పాటు వివిధ ఛానల్స్‌లో సాగునీటికి ఆటంకంగా ఉన్న గుర్రపు డెక్క, కిక్కిస తొలగింపు పనులు చేస్తున్నారు. మే మొ దటి వారంలో ప్రారంభమైన పనులు ఇప్పటికి 40 శాతం పనులు పూర్తయ్యాయి. నీరు విడుదల చేసే సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం పనులు వేగవంతం అయ్యాయి.

వెంటాడుతున్న ప్రజాప్రతినిధులు

ఓఅండ్ఎం పనులు ప్రగతిపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్య వేక్షణతో అధికారుల్లో కదలిక వచ్చింది. గోదావరి కాల్వ ప్రక్షాళన చేయాలని ఉంగుటూరు, భీమ డోలులో పరిధిల్లో పనులు చేయకపోతే శివారు ప్రాంతాలైన దెందులూరు నియోజకవర్గానికి సాగు, తాగునీటికి ఇక్కట్లు ఉంటాయని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధికారులను వెంటాడుతున్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మ రాజు కూడా గోదావరి కాల్వ ప్రక్షాళన పనులు ఎట్టి పరిస్థితుల్లో జూన్ 5 నాటికి పూర్తి చేయాలని అధికారుల వెంట పడుతున్నారు.

కాల్వల పూడికతీత కీలకం

ప్రధానంగా గోదావరి, కృష్ణా కాల్వల్లో పూడిక తీత, డ్రెయిన్లలో గుర్రపు డెక్క, కిక్కిస తొలగిం పు పనులు ఈ సీజన్‌కు కీలకం. ప్రస్తుతం 10 శాతం కూడా ఈ పనులు పూర్తి కాలేదని గుర్తించారు. రానున్న వారం రోజుల్లో సాధ్యమై నంత మేర గుర్రపు డెక్క, కిక్కిసలను తొల గించిన నీటి విడుదలకు ఆటంకాలను తొలగించాలని అధికారులు చర్యలు చేపట్టారు. జూన్‌లో కాల్వలకు నీటి విడుదల చేసి ముందస్తు ఖరీఫ్‌తో వరద గండం నుంచి తప్పించాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

1న గోదావరి నీరు విజ్జేశ్వరం నుంచి గోదావరి కాల్వకు జూన్ 1న నీటి విడుదల చేస్తారని జలవనరుల శాఖ ఎస్ఈ సీహెచ్ దేవప్రకాష్ తెలిపారు.

## మహానాడు ఏర్పాట్లు పరిశీలన ఎంఎల్ ఏ ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులునందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఈనెల 27, 28 తేదీల్లో మహానాడు నిర్వహించబోతున్నారు. వేడుకలకు తరలివచ్చే నాయకులు, కార్యకర్తల కోసం నియోజకవర్గంలోని 12 క్లస్టర్ల పరిధిలో ప్రత్యేకంగా వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రదేశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. పార్టీ పెద్దల సందేశాలు, తీర్మానాలు, ఇతర కార్యక్రమాలను వీక్షించేందుకు వీలుగా అన్నిచోట్లా బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని నేతలకు సూచించారు. అలాగే కార్యకర్తల సంరక్షణలో భాగంగాఎండ వేడిమిని తట్టుకునేలా వేదిక చుట్టూ కూలర్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతిచోటా మెడికల్ టీంను కూడా అందుబాటులో ఉ ంచుకోవాలన్నారు.భోజనాలు, ఇతర ఏర్పాట్లు గురించి పార్టీ ముఖ్యులతో ఆయన చర్చించారు. అన్ని గ్రామాల నుంచి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చేలా చూడాలన్నారు. కందుకూరు పట్టణం, కందుకూరు మండలంలోని పలుకూరు, మోపాడు, గుడ్లూరు, ఉలవపాడు మండలాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ పరిశీలకురాలు మట్టం శ్రావణి రెడ్డి, పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, క్లస్టర్ ఇన్చార్జిలు చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, పోలుబోయిన శ్రీను, వాసు, కృష్ణమోహన్, ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారు మల్లికార్జున, గొంది నరసింగరావు, బొద్దులూరి కొండలరావు, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రమాదేవి వర్ధంతి సభ



**గుడ్లూరు క్రైం కౌంటర్ ప్రతినిధి,**సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు సతీమణి రమాదేవి ప్రధమ వర్ధంతి మంగళవారం నాడు మండలం చేవూరు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ, కామ్రేడ్ రమాదేవి, పార్టీని, కార్యకర్తలను, ఆప్యాయంగా గౌరవించాలని, కుటుంబాన్ని చక్కరిద్దడంలో కీలకంగా చేసిందని, ఆదర్శ మహిళ కామ్రేడ్ రమాదేవిని కొని ఆడారు. నూతలపాటి నరసింహం కుటుంబం, అభ్యుదయ భావాలతో, సిపిఎం పార్టీలో చేరి, చేవూరు గ్రామ అభివృద్ధి కోసం, ఎనలేని కృషి చేశారని, నూతలపాటి నరసింహం, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, కొండయ్య, గార్లు, దోపిడీ లేని సమాజాన్ని చూడాలని, కమ్యూనిస్టు రాజ్యం వస్తేనే ఈ దోపిడీ అంతం అవుతుంది అని నమ్మి, సిపిఎం లో చేరి, ప్రజలకు విద్య వైద్యం మౌలిక సదుపాయాలు అందించడంలో విశేషకులు చేశారని నాయకులు కొని ఆడారు. ఈ కార్యక్రమశీ లోసిపిఎం శాఖ కార్యదర్శి ఇరువురి బ్రహ్మయ్య అధ్యక్షత వహించాడు. సిపిఎం గుడ్లూరు మండలం కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, రమాదేవి కుటుంబ సభ్యులు, బాసం వెంకటేశ్వర్లు, ఝూన్సీ, లాయర్ శ్రీ లక్ష్మీనారాయణ, విజ్ఞాన వేదిక నాయకులు టీవీ కృష్ణకుమార్, చినబాబు, గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు,, లాయర్ , కృష్ణమూర్తి, టిడిపి మండల ఇంచార్జి గుర్రం మాల్యాద్రి, చండూరి ప్రసాద్, యువత పి ప్రసాద్ పి దేవయ్య, టీచర్ రవి, సిపిఎం సీనియర్ నాయకులు, డి. పిచ్చయ్య, హెచ్ రాజగోపాల్, డాక్టర్ వాణి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## అంద్ర శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు పరామర్శ మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

# పిల్లల చదువుల కోసం నా వంతు సహకారం అందిస్తా!



**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,**మండలం లోని తిమ్మారెడ్డి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అంద్ర శ్రీనివాసులు ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం మంగళవారం తిమ్మారెడ్డి పాలెం లోని శ్రీనివాసులు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు అంద్ర ప్రశాంతి , శరణ్ , జెస్సిక లను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని శ్రీనివాసులు లేని లోటు పూడ్చలేమన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని , వ్యక్తిగతంగా పిల్లల ఉన్నత చదువుల కోసం నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట లింగసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు , విశ్వనాథపురం మాజీ సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు , ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కాకర్ల మల్లికార్జునరావు , దివి శ్రీధర్ బాబు , తిమ్మారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కేశంరెడ్డి మాల్యాద్రి , యూనిట్ ఇంచార్జ్ నీలం బ్రహ్మారెడ్డి , ఫీల్డ్ అసిస్టెంట్ వరికూటి ప్రసాద్ , పోలిమేర పెద్దిరెడ్డి , రామాన మాల్యాద్రి , రామాన రమణారెడ్డి , షేక్ పరేషా , సకిలి మాల్యాద్రి , గజ్జి వెంకటేశ్వర్లు , అంద్ర రవి , అంద్ర బ్రహ్మయ్య , అంద్ర సుధాకర్ , డొక్కా సైమన్ , కాకి పరిశుద్దరావు , బుంగ సిసింద్రీ , బుంగ డేవిడ్ , జడ అబ్రహం , యడ్ల జీవరత్నం , యడ్ల కృపయ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు పెన్నులు పంపిణీ కొంగల నాగరాజు

**కందుకూరు :** టౌన్ ,పట్టుదల ఉంటే పేదరికం చదువుకు అడ్డుకాదని కందుకూరు పట్టణంలోని ముదిరాజ్ పాలెం విద్యార్థులు నిరూపించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఇంటర్మీడియట్ ఫలితాలలో ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి, తమ తల్లిదండ్రులకు, ముదిరాజ్ పాలెం ప్రాంతానికి ఘనమైన కీర్తిని తీసుకువచ్చారు. పరిమిత వనరులు, ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ.. క్రమశిక్షణ, నిరంతర శ్రమతో వారు సాధించిన ఈ విజయం స్థానికంగా అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది.

ప్రోత్సాహమే ఆయుధం

పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడానికి, వారిలో మరింత ఉన్నత చదువుల పట్ల ఆసక్తిని, ప్రోత్సాహాన్ని నింపడానికి ముదిరాజ్ యువత విద్యార్థులకు ముదిరాజ్ పాలెం రామాలయం వద్ద ప్రోత్సాహ కార్యక్రమం నిర్వహించారు. బాణాసంచా పేల్చుతూ విద్యార్థులచే భారీ కేకును కట్ చేయించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన ప్రతి విద్యార్థినీ, విద్యార్థిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, వారికి జ్ఞానానికి ప్రతీకగా పెన్నులను బహుమతిగా అందజేశారు.

ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కొంగల నాగరాజు మాట్లాడుతూ.. విద్య అనేది ఒక నిరంతర ప్రయాణం. ఈ రోజు మన ముదిరాజ్ పాలెం బిడ్డలు టెన్త్, ఇంటర్‌లో సాధించిన మార్కులు కేవలం ఒక ప్రారంభం



మాత్రమే. రేపటి సమాజంలో వీరంతా డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణించి ఈ ప్రాంతం పేరును నిలబెట్టాలని అన్నారు. చదువు ఒక్కటే మన జీవితాలను మార్చగల ఏకైక ఆయుధం. ఈ పెన్ను కేవలం బహుమతి కాదు, మీ భవిష్యత్తును మీరే సువర్ణాక్షరాలతో లిఖించుకోవడానికి ఒక స్ఫూర్తి అని తెలిపారు.హా ఈ కార్యక్రమంలో 12 వ వార్డు టిడిపి అధ్యక్షుడు మోసంగి ప్రసాద్, చిన్నారావు,హరి, రాజు, నాని, నరేష్,కార్తీక్, ధనుష్ స్థానిక ముదిరాజ్ యువత, మహిళలు పాల్గొన్నారు.

# 73 క్లస్టర్లలో వర్చువల్‌గా తెలుగుదేశం పార్టీ మహానాడు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 26:**ఏలూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 73 క్లస్టర్ల పరిధిలో పార్టీ శ్రేణులు మహానాడు సరంభాన్ని వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. అక్కడే పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఉదయం నుంచి సాయంత్రం 6 గంటలకు అల్పాహారం, భోజనాలు, ఇతర సౌకర్యాలను ఎమ్మెల్యే, నియోజకవర్గ కన్వీనర్ల పర్యవేక్షణలో సిద్ధం చేశారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు హైబ్రీడ్ విధానంలో ఎల్ఈడీ స్క్రీన్లపై మహానాడు సరంభాన్ని ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు వైభోవోపేతంగా తిలకించనున్నారు. ఇదిలా ఉండగా డ్రగ్స్ కేసు వివాదం కారణంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ అధికారికంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి. ఆయన మహానాడుకు దూరంగా గడపాల్సి వచ్చింది.

తొలి రోజు మహానాడు వేదికపై మంగళగిరి నుంచి జరిగే కార్యక్రమాలతో పాటు క్లసర్లలో ఉదయం పార్టీ జెండాల ఆవిష్కరణ, ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలతో నివా ళులర్పిస్తారు. ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్తలు, నేతలకు సంతాపం ప్రకటిస్తారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రసంగంతో మహానాడు ప్రారంభమవుతుంది. పార్టీ నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, గత వైసీపీ పాలనలో అరాచకాలు, జిల్లాల అభివృద్ధిపై ముఖ్య నేతలు ప్రవేశపెట్టే తీర్మానాలపై చర్చ సాగుతుంది. వివిధ క్లస్టర్ల నుంచి ముఖ్య నేతలు కూడా చర్చల్లో పాల్గొనే అవకాశం ఉంది.

ప్రధాన తీర్మానాలు ఇవే..

మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరితగతిన పూర్తి చేయడం.

ఏలూరు జిల్లాలో కోకో హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం.

స్థానికంగా ఉపాధి అవకాశాలకు ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పడం.

అర్హులకు వితంతు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలి.

ఏలూరు నియోజకవర్గంలో ఇటీవల విలీనమైన 7 పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు.

జిల్లాలో ఘనంగా ఏర్పాట్లు

జిల్లాలో మహానాడు విజయవంతం చేసేలా ప్రణాళిక రూపొందించాం. 73 క్లస్టర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కల్యాణమండపాలు, పార్టీ కార్యాలయాలు, పబ్లిక్ ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రతీ కార్యకర్త పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహించేలా ఏర్పాట్లు చేశాం. మంత్రి కొలుసు పార్థసారధి, జోనల్ ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు, తాను నియోజకవర్గాల్లో మహానాడు తీరును పర్యవేక్షిస్తాం. ఏలూరు నగరంలో 11 చోట్ల ప్రతి ష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేశాం. జిల్లా పార్టీ కార్యాలయంతో పాటు, పలుచోట్ల మహానాడులో భాగస్వామ్యం అవుతాను. జిల్లా అ?ధ్యక్షుడిగా వర్చువల్ విధా నంలో మహానాడును ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించ డానికి కృషి చేశాను. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తీసుకోవాల్సిన అంశంపై ఒక తీర్మానంపై అందరితో చర్చించి ప్రవేశపెడతాం

# రెండు రోజులపాటు వర్చువల్‌గా నిర్వహణ

**క్రైం కౌంటర్ న్యూస్,మే 26:**తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలకు అన్ని నియోజకవర్గాల్లో విస్తృత ఏర్పాట్లు చేశారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు జిల్లాలో 73 క్లస్టర్లలో ఈసారి వర్చువల్ విధానంలో మహానాడు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు సమావేశాలు ప్రారంభం అవుతాయి. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రసారంతోపాటు వర్చువల్ నిర్వహణ కోసం ఆయా క్లస్టర్లలో ఎంపిక చేసిన ఫంక్షన్ హాళ్లు, కల్యాణ మండపాల్లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. మండలానికి రెండు నుంచి మూడు వరకు క్లస్టర్లను ఏర్పాటు చేశారు. అనకాపల్లి



నియోజకవర్గంలో 11, చోడవరంలో 10, మాడుగులలో 9, పెందుర్తిలో 12, ఎలమంచిలిలో 10 పాయకరావుపేటలో 10, నర్సీపట్నంలో 11 క్లస్టర్లు ఉన్నాయి. మహానాడు సమావేశాలకు హాజరయ్యే నేతలు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులను ఇప్పటికే ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జులు జారీ చేశారు. మహానాడు హాజరయ్యే వారికి అల్పాహారం, భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 27, 28 తేదీల్లో వర్చువల్‌గా నిర్వహించే మహానాడుకు ప్రతి క్లస్టర్ నుంచి 300 మందికి తగ్గకుండా ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జిలు, పరిశీలకులతోపాటు నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్టు టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి కొంతమంది నేతలకు రాష్ట్రస్థాయిలో వర్చువల్‌గా ప్రసంగించే అవకాశం లభిస్తుందని వారు వెల్లడించారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు ఆయా క్లస్టర్ల వద్ద తెలుగుదేశం జెండాను ఎగురవేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని, ఆ తరువాత సమావేశాలు ప్రారంభించాలని చెప్పారు. కార్యకర్తలు కచ్చితంగా పసుపు రంగు చొక్కా ధరించి, గుర్తింపు కార్డుతో హాజరు కావాలని వారు సూచించారు.

# పిడుగు పాటుకు కూలి మృతి


**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్,**మండల పరిధిలోని విక్కిరాల పేట గ్రామంలో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాల కొండయ్య(60) కూలి పనుల నిమిత్తం పొలానికి వెళ్లాడు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా ఆయనపై పిడుగు పడటంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే కొండయ్యకు ముగ్గురు కొడుకులు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఆయన అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. వృద్ధుడి మృతితో విక్కిరాల పేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** తెట్టు 33కేవీ తెట్టు ఫీడర్‌లో పాత కండక్టర్ మార్పిడి పనులను ఏపీసీపీడీసీఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి మంగళవారం పరిశీలించారు. 33కేవీ తేట్టు ఫీడర్‌లో జరుగుతున్న పాత కండక్టర్ మార్పిడి పనులను ప్రాజెక్ట్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి పరిశీలించి, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు పనులు కీలకమని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.

పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజనీర్లు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గిద్దలూరు - నంద్యాల రోడ్డుపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.....**దిగుమెట్ట సమీపంలో గిద్దలూరు – నంద్యాల రహదారి అభివృద్ధి పనులను ఆర్ ఒ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న రహదారి పనుల నాణ్యతను మంత్రి స్వయంగా పరిశీలించారు. పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రహదారులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు....

## కటకం లావణ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



**క్రైమ్ కౌంటర్ న్యూస్......మార్కాపురం జిల్లా.....**గిద్దలూరు నియోజకవర్గం కంభం పట్టణంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ కటకం లావణ్య(28) మృతి చెందగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు , మరియు తదితరులు పాల్గొన్నారు..

# ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ కు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** అసైన్డ్ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ప్రభుత్వం పేర్కొన్న పత్రాలను తప్ప మరే ధ్రువీకరణ పత్రాలను రిజిస్ట్రేషన్ అధికారులు అడగకూడదని పేర్కొంది. తమ ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ కోసం లబ్ధిదారుడు రెవెన్యూ అధికారి జారీచేసిన ఒరిజినల్ పట్టా లేదా సర్టిఫైడ్ కాపీని తప్పనిసరిగా సమర్పించాలని, ఆ భూమిని ఇంటి స్థలంగానే కేటాయించినట్లు నిరూపించాలని పేర్కొంది. ఒకవేళ లబ్ధిదారుడు నకిలీ పత్రాలు సమర్పిస్తే తక్షణమే ఆ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేస్తారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 82, 83 సెక్షన్ల ప్రకారం సివిల్, క్రిమినల్ చర్యలు ఉంటాయని తీసుకుంటారని హెచ్చరించింది. ఉత్తర్వుల్లో పేర్కొన్న నిబంధనల ప్రకారం..

దరఖాస్తుదారు తమ స్థలం ఒరిజినల్ పట్టాను దరఖాస్తుతో పాటు తప్పనిసరిగా సమర్పించాలి. ఆ ఒరిజినల్ పట్టా జారీచేసిన తేదీ నుంచి కనీసం 10 సంవత్సరాలు గడిస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తారు.

లబ్ధిదారుడు గ్రామపంచాయతీ/మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ జారీచేసిన ఇంటి పన్ను రశీదు లేదా ఇతర రికార్డులు సమర్పించాలి.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ సంబంధిత సర్వే నెంబర్/బ్లాక్ నెంబర్‌తో పాటు నిర్దిష్ట ప్లాట్ నెంబర్ ఆధారంగా జరగాలి. ప్లాట్ నెంబర్ ప్రస్తావన లేకుండా కేవలం సర్వే/ బ్లాక్ నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయకూడదు.

రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకున్న వ్యక్తి అసలు కేటాయింపుదారులా లేక వారి చట్టపరమైన వారసులా అనేది నిర్ధారించుకోవాలి. ఒకవేళ దరఖాస్తును చట్టపరమైన వారసులు తీసుకొస్తే.. అలాంటి సమయంలో అసలు కేటాయింపుదారు మరణ ధ్రువీకరణ పత్రం, వారి బంధుత్వాన్ని ధ్రువీకరిస్తూ రెవెన్యూ అధికారి ఇచ్చిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను జతపరచాలి.

ప్రభుత్వం నోటిఫై చేసిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్ లేదా ఇతర పథకాల కింద ఇప్పటికే క్రమబద్ధీకరించిన లేదా లావాదేవీలు జరిగిన ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్లకు ఎలాంటి అదనపు డాక్యుమెంట్లు అవసరం లేకుండానే సబ్‌రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్ చేయాలి.

ఒకసారి ఆస్తి రిజిస్టర్ అయిన తర్వాత మళ్లీ లావాదేవీలు నిర్వహించాలంటే 90రోజులు ఆగాల్సిందే.

# అధికమైన ఉష్ణోగ్రతల వలన ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతున్నాయి



**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** వేసవి ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలకు అనధికార విద్యుత్ కోతలు మరింత నరకం చూపిస్తున్నాయి. ఓవర్‌లోడుకుతోడు 45 డిగ్రీలకుపైబడి నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడమే దీనికి కారణం. అసాధారణ వాతావరణ పరిస్థితుల వల్ల విపరీతమైన ఈదురుగాలులతో లైన్లు తెగిపోతున్నాయి. దీంతో కరెంటు రాక..పోకల తీరు సందిగ్ధంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో వివిధ సబ్‌స్టేషన్లలో సుమారు 22 ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయాయని, సుమారు 30కిపైగా ప్రాంతాల్లో 33 కేవీ లైన్లు, 132 కేవీ లైన్లు తెగిపోయాయని విద్యుత్‌శాఖ అధికారులు వెల్లడించారు. విద్యుత్తు సరఫరా పరంగా ఇబ్బందులు లేకున్నా, నిర్వహణ లోపాలను సరిదిద్దలేకపోవడంతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిరోజుల క్రితం సత్తెనపల్లిలో 132 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ పేలి ఇద్దరు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. ఓవర్‌లోడు కారణంగా పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న సమయంలో అది మరోసారి పేలిపోవడంతో ఈ ఘటన జరిగింది. ఆదివారం విజయవాడలోని మహానాడు ప్రాంతంలో 33 కేవీ లైన్ తెగిపోయింది. వాస్తవానికి ఆ ప్రాంతానికి మాత్రమే విద్యుత్తు సరఫరా నిలిచిపోవాల్సి ఉండగా, విజయవాడ నగరంలో మూడోవంతు సుమారు రెండు గంటలకుపైగా అంధకారంలోనే ఉండిపోయింది.దీనికి కారణం.. గుణదల 220 కేవీ నుంచి నగరంలోను.. శివారు ప్రాంతాల్లోను ఉన్న వివిధ 33 కేవీ సబ్‌స్టేషన్లకు 15 ఫీడర్లు (లైన్లు) అదే మార్గంలో వెళుతుండటమే. ఒక్క లైనును సరిచేయడానికి సుమారు 8 ఫీడర్లను అధికారులు నిలిపివేయాల్సి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. 220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి ఇతర సబ్ స్టేషన్లకు వెళ్లే ఫీడర్లన్నింటినీ కలిపి ఒకే పోల్ మీదుగా తీసుకెళుతుండటంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు సరిచేసేందుకు మిగిలిన సబ్‌స్టేషన్లకు కూడా విద్యుత్తు సరఫరా నిలిపివేయాల్సి వస్తోంది. బలమైన ఈదురుగాలులు కారణంగా విద్యుత్తు స్తంభాలు నేలకొరగడం, 132 కేవీ లైన్లు తెగిపడుతున్నాయి. మరోవైపు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది కొరత కూడా విద్యుత్తుశాఖను తీవ్రంగా వేధిస్తోంది. దీంతో చాలాచోట్ల 3-4 గంటలపాటు అనధికార కోతలు కొనసాగుతున్నాయి. ఇటీవలే 625 విద్యుత్తు ఏఈ పోస్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాగా, గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 వరకు సబ్‌స్టేషన్లను నిర్మించింది. అయినా.. మరో 600 వరకు సబ్‌స్టేషన్ల అవసరం ఉంది. లేకుంటే ఉన్న వాటిపై ఓవర్‌లోడుతో విద్యుత్తు అంతరాయాలు తప్పవు. ప్రస్తుతం ఆర్‌డీఎ?సఎస్ కింద రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, కొత్త లైన్ల నిర్మాణం జరుగుతోంది.

# రాయలసీమ సంపదను దోచుకున్న కుటుంబం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబం.. రాయలసీమ సంపదను దోచేసిన దోపిడీగాళ్ల కుటుంబమని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హత్యారాజకీయాలను మొదలుపెట్టిందే ఆ కుటుంబమన్నారు. ఉమ్మడి కడప జిల్లా కోడూరు నియోజకవర్గం మంగంపేటలో లభించే విలువైన ఖనిజం బెరైటీస్ (ముగ్గురాయి) కోసం జగన్ తాత రాజారెడ్డి సొంత ఊరైన పులివెందులను వదిలి కోడూరు నియోజకవర్గానికి వలసవచ్చి అక్కడ మైన్స్ యజమాని వెంకట నరసయ్య వద్ద పనిలోకి చేరారని.. చివరకు తిండి పెట్టిన యజమానినే చంపేసి ఆ మైన్స్‌ను అక్రమంగా దక్కించుకున్నాడని తెలిపారు. ఆ హత్యతోనే వైఎస్ కుటుంబం రాజకీయంగా.. ఆర్థికంగా ఎదగడం మొదలైందన్న విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాయలసీమ సంపదను వైఎస్ కుటుంబం దోచేసిందన్నారు. ఆ ప్రాంత ప్రజలను కడగండ్ల పాల్జేసిన రాక్షసులని విమర్శించారు. 1978లో 7.5 ఎకరాలను విజయలక్ష్మి మినరల్స్ ట్రేడింగ్ కంపెనీ పేరిట వైఎస్ కుటుంబం లీజుకు తీసుకుని.. చుట్టుపక్కల ఉన్న వందలాది ఎకరాల ప్రైవేటు భూముల్లోనూ అక్రమంగా మైనింగ్ చేసి కోట్లాది రూపాయలు సంపాదించుకోవడం మొదలుపెట్టిందని వివరించారు. అడుగడుగునా రక్తచరిత్రతో నిండిన తమ కుటుంబాన్ని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంగా ఈ తరానికి జగన్ ఎక్కడ పరిచయం చేస్తారోనన్న భయంతో ఈ విషయాలను ప్రజల ముందు ఉంచాల్సి వస్తోందన్నారు. మంత్రి ఇంకా ఏం చెప్పారంటే..

విజయలక్ష్మి మినరల్స్ నుంచి సందూర్ పవర్ వరకు..

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ఎంపీగా.. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ సీఎంగా ఉన్న సమయంలో అసెంబ్లీలో వైఎస్ కుటుంబ అక్రమ మైనింగ్‌పై తీవ్ర దుమారం రేగింది. దీంతో సభాసంఘాన్ని నియమించారు. ఆ హౌస్ కమిటీ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన నివేదికలో వైఎస్ కుటుంబం చేసిన తప్పులను బట్టబయలు చేసింది. విజయలక్ష్మి మినరల్స్ పేరుతో 25 వేల టన్నుల ముగ్గురాయిని అక్రమంగా తవ్వి తరలించుకుపోయారు. దీనివల్ల ప్రభుత్వానికి సుమారు రూ.50 లక్షలు నష్టం వాటిల్లింది. అందులో ఏపీఎండీసీ నుంచి రూ.24.21 లక్షలు, విజయలక్ష్మి మినరల్స్ నుంచి రూ.24.21 లక్షలు కట్టాలని డిమాండ్ నోటీసులు జారీచేసినా.. ఆ మొత్తం కట్టకుండా అప్పట్లో వైఎస్ తన అధికారబలాన్ని ఉపయోగించిన విషయం అప్పటి తరం రాజకీయ నాయకులందరికీ తెలుసు. విజయలక్ష్మి మినరల్స్‌తో ఆ రోజు చిన్న అవినీతి మొక్కలా ప్రారంభమైన వైఎస్ కుటుంబ ప్రస్థానం.. నేడు సందూర్ పవర్, భారతీ సిమెంట్స్, మీడియా సంస్థల వరకు ఎదిగింది.


కొత్త సీసాలో పాత సారా..

జగన్ రాష్ట్రానికి హనీమూన్ నాయకుడిగా తయారయ్యాడు. 2024 ఎన్నికల తర్వాత ఈ 24 నెలల్లో ఆయన 10 నుంచి 15 సార్లు మాత్రమే ప్రెస్‌మీట్లు పెట్టారు. ఆయన ఎప్పుడు బయటకు వచ్చినా 40 ఏళ్ల నాటి పాత విషయాలనే.. పాత సారాని కొత్త సీసాలో నింపినట్లుగా చెబుతుంటారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక నిత్యం అక్కసు వెళ్లగక్కుతున్నారు. నాలుగు రోజుల క్రితం లండన్ టూర్ ముగించుకుని రాగానే ప్రెస్ మీట్ పెట్టారు. మా తాత, తండ్రి, చిన్నాన్నను చంపిందెవరో తెలుసా అంటూ చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం చేశారు. జగన్ తాత ఎలా చనిపోయాడో కడప జిల్లాలో అందరికీ తెలుసు. తండ్రి హత్యను ఎన్ని రకాలుగా రాజకీయంగా వాడుకోవాలో అన్ని రకాలుగానూ వాడుకున్న కొడుకుగా ఆయన రికార్డు సాధించాడు. ఇక బాబాయ్ హత్య విషయానికి వస్తే.. 'హూ కిల్డ్ బాబాయ్' అని గూగుల్‌ను అడిగితే ఇట్టే సమాధానం లభిస్తుంది. ప్రతిపక్షంలో ఉంటూ హత్యారాజకీయాలు చేయడం జగన్‌కే చెల్లింది.

జగన్ చెల్లని రూపాయి..

ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్లుగా.. మహానాడు ప్రారంభం రోజునే వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం పెట్టారు. ఈ కార్యక్రమం మహానాడుకు దిష్టిచుక్కలాంటిది. నేను కడప ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలిచినవాడినే.. గతంలో మీ(జగన్)తో కలిసి చాలా ఏళ్లు ప్రయాణం చేశాను. అందుకే చెబుతున్నాను.. చంద్రబాబులాంటి పెద్దమనిషిపై నిందలు వేసేటప్పుడు పూర్వాపరాలు ఆలోచించి, ఇంగితజ్ఞానంతో మాట్లాడాలి. లేకుంటే మీరే రోడ్డునపడతారు. చెల్లని రూపాయిగా మారిన జగన్‌ను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. ఇప్పటికైనా ఆయన చిత్తశుద్ధితో ప్రతిపక్ష పాత్ర పోషించాలి. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలూ అసెంబ్లీకి రావాలి. మంచి సలహాలిస్తే స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధం. అసెంబ్లీకి రాకుండా ప్రెస్‌మీట్లతో ప్రభుత్వంపై బురదజల్లాలని చూడడం సరికాదు.

# యువత చదువులకు అండగా ఉంటాం.సీఎం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** యువత కలల్ని నిజం చేసే బాధ్యతను మేం తీసుకుంటాం. పెద్దలు, టీనేజర్లు, జెన్-ఆల్ఫా, జెన్-జీ... ఇలా తరానికి, తరానికి ఆలోచనలు పూర్తిగా మారిపోతున్నాయి. మీ ఆశయాలేంటి? ఏవిధంగా చదువుకుంటారో చెప్పండి. మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది' అని రాష్ట్రంలోని యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. విజయవాడలో కొత్తగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కళావేదికలో సోమవారం నిర్వహించిన 'ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్-2026'లో సీఎం ప్రసంగించారు. దేశ ఆర్థిక రంగానికి ఎంఎస్‌ఎంఈలే వెన్నెముఖ అని చెప్పారు. యువత కలల సాకారానికి ఎంఎస్‌ఎంఈ రంగమే సరైన వేదిక అని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20.77 లక్షల ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయని వెల్లడించారు.అయితే రాష్ట్రంలో 1.30 కోట్ల కుటుంబాలున్నాయని, కాబట్టి రాష్ట్రంలో ఒక కోటి ఎంఎస్‌ఎంఈ యూనిట్లు ప్రారంభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేస్, రైల్వేస్ ద్వారా లాజిస్టిక్స్, అవసరమైన నీరు, కరెంట్... ఇలా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్‌ఎంఈలకు మాత్రమే ఉందన్నారు. కాబట్టి 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్' లక్ష్యం తప్పకుండా జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

పాలసీలు తెచ్చి ప్రోత్సహిస్తున్నాం

'రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల ఎంఎస్‌ఎంఈల ద్వారా తయారైన ఉత్పత్తులు ప్రపంచ విపణికి చేర్చేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈ, ఎంటర్‌ప్రెన్యూర్ డెవల్‌పమెంట్ పాలసీ, ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలను తీసుకువచ్చి.. ఈ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. కేవలం 23 నెలల్లో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి.. 23 లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత మా ఎన్‌డీఏ ప్రభుత్వానికే దక్కుతుంది. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలి. ఈ ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ సరికొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలవాలి. పారిశ్రామిక యూనిట్లను పెద్దఎత్తున ఏర్పాటు చేసే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్‌ఎంఈ పారిశ్రామిక పార్కు చొప్పున 175 ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 100 పార్కులకు శంకుస్థాపనలు చేయగా.. 19 పార్కులకు ప్రారంభోత్సవాలు చేశాం. ఇవాళ మరో 38 ఎంఎస్‌ఎంఈ పార్కులకు శంకుస్థాపనలు చేశాం. ఈ 138 పారిశ్రామిక పార్కులు సిద్ధమవ్వగా, మిగిలిన వాటిని జూలై నాటికి శంకుస్థాపనలు చేసి అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. ఈ పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు భూములు ఇచ్చిన రైతులకు కూడా న్యాయం చేయాలి. రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు మెటా, అమెజాన్, జోహో లాంటి సంస్థలతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు యువత భవిష్యత్తుకు, ఉపాధికి, నైపుణ్యాలకు కొత్త దారుల్ని సృష్టిస్తాయి. మారుతున్న టెక్నాలజీ.. ఉద్యోగాల స్వరూపాలకు అనుగుణంగా టెక్నాలజీ స్కిల్ బిజినెస్ ఇంటిగ్రేషన్ మోడల్‌ను అనుసరిస్తున్నాం. ఆ?ధునిక టెక్నాలజీ ఎకోసిస్టమ్ ద్వారా రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. జెన్-జీ, జెన్-ఆల్ఫా, టీనేజర్లకు మేలు కలిగేలా వారి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల ద్వారా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. ప్రధాని మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' అన్న నినాదాన్ని నిజం చేసేలా తయారీ రంగంపై దృష్టి పెట్టాం. సైనింగ్ - గ్రౌండింగ్ - ఓపెనింగ్ విధానంలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ ద్వారా స్టార్టప్ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలు, నిపుణులు, బ్యాంకులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, లబ్ధిదారులు ఒకే వేదికపైకి వచ్చారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కింద పెద్దఎత్తున పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు కావాలి. రాష్ట్రంలోని ఎంఎస్‌ఎంఈ యూనిట్లకు రూ.558 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్స్ ఎంటర్‌ప్రెన్యూర్ ప్రోగ్రాం కింద రూ. 300 కోట్లు కేటాయిస్తున్నాం. రూ. 200 కోట్లతో ఏపీ క్లస్టర్ డెవల్‌పమెంట్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్నాం. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళల్ని ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా తీర్చిదిద్దుతాం. మహిళా సంఘాల దగ్గర ప్రస్తుతం రూ. 28 వేల కోట్ల కార్పస్ ఫండ్ ఉంది. ఏపీ నుంచి 100 యూనికార్న్ కంపెనీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు.. కొత్త ఒప్పందాలు

రాష్ట్రవ్యాప్తంగా 38 కొత్త ఎంఎస్‌ఎంఈ పార్కులకు ఈ 'ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. రూ. 200 కోట్లతో 45 ఎంఎస్‌ఎంఈ క్లస్టర్ల అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారు. కుప్పం, మంగళగిరి, పిఠాపురాల్లో 'రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ (ఆర్ఎ?సవీసీ) విస్తరణ కేంద్రాలను ప్రారంభించారు. లక్ష సూక్ష్మ పరిశ్రమలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఆధారిత డిజిటల్ మార్కెటింగ్, ఉపాధి అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలకు మెటా సంస్థతో, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 10 వేలకు పైగా ఎంఎస్‌ఎంఈ ఉత్పత్తులను అంతర్జాతీయ ఈ-కామర్స్ మార్కెట్‌తో అనుసంధానం చేస్తూ అమెజాన్ సంస్థతో, వ్యాపార సాఫ్ట్‌వేర్ కొనుగోలుకు రూ.50 వేల విలువైన వాలెట్ క్రెడిట్లను అందించేందుకు జోహోతో పాటు వివిధ సంస్థలతో ఈ 'ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ వేదికగానే ఏపీ ఎంఎస్‌ఎంఈడీసీ ఒప్పందాలు కుదుర్చుకుంది.

అంబేద్కర్ కళావేదిక...

ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్‌కు ముందు 4.4 ఎకరాల విస్తీర్ణంలో 1.45 లక్షల చదరపు అడుగుల వైశాల్యంతో నిర్మించిన అంబేద్కర్ కళావేదికను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఒకేసారి 1500 మంది హాజరై కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను తీర్చిదిద్దిన అధికారులను అభినందించారు.

'బిజినెస్ రూల్స్' మారుస్తాం

ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

ప్రజలకు వేగవంతంగా.. సరళంగా సేవలందించడం కోసం బిజినెస్ రూల్స్‌ను మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చినందున ప్రభుత్వ సేవలు ప్రజలకు సులువుగా అందేలా చూడాలని, ఇందుకు అనుగుణంగా ప్రభుత్వ మార్గదర్శకాలను సరళీకృతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌తో పాటు వివిధ శాఖల పనితీరును సీఎం సమీక్షించారు. 'ప్రజలకు అందించాల్సిన సేవలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నాం. దాని ఆధారంగా ఆధికారులు, ఉద్యోగుల పనితీరును అంచనా వేస్తున్నాం. మరింత శ్రద్ధ పెట్టాలి. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఎలాంటి ఇబ్బందులూ ఉండకూడదు' అన్నారు.

# సినిమా



## ఇండస్ట్రీలో నాకు ఇష్టమైన హీరోయిన్ ఆమెనే..

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు హీరోగా దూసుపోయిన నటుడు సుమన్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశారు. కానీ ఆ తర్వాత నెమ్మదిగా గ్రాఫ్ తగ్గిపోయింది. ఆ తర్వాత కంటెంట్ ప్రాధాన్యతను బట్టి సహాయ నటుడిగా కనిపించి మెప్పించారు. బుల్లితెరపై పలు సీరియల్స్, వెండితెరపై వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన సినీ ప్రయాణం, ప్రాజెక్టులు, తన అభిమాన సహనటి గురించి చెప్పుకొచ్చారు. మంగళూరులో పుట్టి, చెన్నైలో విద్యనభ్యసించి, కోలీవుడ్‌లో అడుగుపెట్టి, టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. “కౌబాయ్”, “లవ్ బాయ్” , మార్షల్ ఆర్ట్సుతో “కరాటే బాయ్” వంటి విభిన్నమైన పాత్రలను పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. నిజాయితీ గల పోలీస్ అధికారిగా, వ్యవస్థ మీద పోరాటం చేసే నాయకుడిగా, అమాయకమైన బావమరిదిగా, అలాగే అన్నమయ్యను ఆశీర్వదించిన వెంకటేశ్వర స్వామిగా పలు మరపురాని పాత్రలతో సుమన్ అలరించారు.ప్రస్తుతం సుమన్ తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో చురుకుగా నటిస్తున్నారు. ఇటీవల ఒరియా చిత్రాల్లో కూడా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఒక ఒరియా చిత్రంలో తెలుగు , ఒరియా వెర్షన్లకు ఒకే పాత్రను పోషించే అవకాశం లభించిందని తెలిపారు. వివిధ భాషల్లో సంభాషణలను సులభంగా అర్థం చేసుకోవడానికి, వాటిని ఇంగ్లీష్ లో వ్రాసుకుంటానని ఆయన వెల్లడించారు. ముగ్గురు అందమైన నటీమణులలో తన బెస్ట్ కోస్టార్ ఎవరని అడిగినప్పుడు, సుమన్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తాను విజయశాంతితో, భానుప్రియతో ఎక్కువగా నటించినట్లు పేర్కొన్నారు. అయితే, తన అభిమాన సహనటి విజయశాంతి అని స్పష్టం చేశారు.వారిద్దరి మధ్య ఉన్న అద్భుతమైన కెమిస్ట్రీ, ఇద్దరూ తమ కెరీర్‌ను దాదాపు ఒకే సమయంలో ప్రారంభించడం,, “నేటి భారతం” చిత్రం ద్వారా స్టార్‌డమ్ సాధించడం వంటి కారణాలను సుమన్ ప్రస్తావించారు. వారి జోడీ విజయం వెనుక వారి నటన కీలకమని ఆయన అన్నారు. తనకు ఇష్టమైన పాటల గురించి మాట్లాడుతూ, “బావ బావమరిది” చిత్రం నుండి గజ్జగల్లు మన్నది, “20వ శతాబ్దం” చిత్రం నుండి అమ్మని మించిన దైవం ఉన్నదా, తన మొదటి చిత్రం “తరంగిణి” నుండి తరంగిణి ఓ తరంగిణి వంటి పాటలను తనకు ఇష్టమైన పాటలు అని అన్నారు పేర్కొన్నారు.



## ఇనుము అంత బలం.. ఆ సమస్యలుంటే ఇట్టే మాయం

మినప సున్నుండలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక సాంప్రదాయక, బలమైన, రుచికరమైన తీపి వంటకం.. మినప సున్నుండల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. అందువల్ల ఇది పిల్లల పెరుగుదలకు ఒక అద్భుతమైన ఆహారంగా, పెద్దలకు ఎముకలను బలపరిచే చిరుతిండిగా ఉపయోగపడుతుంది. ఇది సులభంగా జీర్ణమవ్వడంతోపాటు.. అన్ని వయసుల వారికి బలాన్ని రోగనిరోధకశక్తిని మెరుగుపరచడంలో నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే.. మినప్పప్పును ఉపయోగించి సున్నుండలను సులభంగా తయారు చేసుకోవచ్చు.. మినప్పప్పు, బెల్లం, నెయ్యితో తయారయ్యే ఈ సున్నుండలు శరీరానికి ఎంతో శక్తిని, పోషకాలను అందిస్తాయి. ఇందులో వాడే నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. అలాగే.. బెల్లం శరీరానికి సహజమైన తీపిని, బలాన్ని ఇస్తుంది. చక్కెర బదులుగా బెల్లం వాడటం ఆరోగ్యానికి మరింత మంచిది.మినప సున్నుండలు తయారు చేసుకోవడం ఎలానో తెలుసుకోండి..



కావలసిన పదార్థాలు:

మినప గుళ్ళు: సరిపోయేంత

బెల్లం- మినప్పప్పు క్వాంటిటికీ సగానికి పైగా..

యాలకులు

పుట్నాల పప్పు: మినపప్పు క్వాంటిటికి పావువంతు..

నెయ్యి: సరిపోయేంతగా..

తయారీ విధానం:

ముందుగా, ఒక మందపాటి పాన్ తీసుకుని అందులో మినప గుళ్ళను వేయాలి. వీటిని తక్కువ మంటపై 10 నుండి 15 నిమిషాల పాటు కలుపుతూ వేయించుకోవాలి. మినప గుళ్ళు బంగారు రంగులోకి మారి, మంచి సువాసన వచ్చే వరకు వేయించాలి. వేయించేటప్పుడు నూనె వాడకూడదు, కేవలం పొడిగా వేయించుకోవాలి. మధ్య మధ్యలో కలుపుతూ చక్కగా వేయించడం వల్ల అవి క్రిస్పీగా తయారవుతాయి. పదిహేను నిమిషాల తర్వాత మినప గుళ్ళు చక్కగా వేగిన తర్వాత, స్టవ్ ఆపి వాటిని పూర్తిగా చల్లారనివ్వాలి.

చల్లారిన మినప గుళ్ళను ఒక మిక్సీ జార్ లోకి తీసుకోవాలి. వీటితో పాటు యాలకులు, పుట్నాల పప్పును కూడా వేయాలి. ఈ మిశ్రమాన్ని మెత్తటి పొడిలా గ్రైండ్ చేసుకోవాలి.

గ్రైండ్ చేసిన పొడిని ఒక పెద్ద గిన్నెలోకి మార్చుకోవాలి.

తర్వాత, తురిమిన బెల్లాన్ని మిక్సీ జార్ లో వేసి, కొంచెం మెత్తగా పొడి చేసుకోవాలి. (పూర్తిగా పొడి కాకపోయినా పర్వాలేదు, పిండితో కలిపినప్పుడు మెత్తబడుతుంది.) ఇప్పుడు, బెల్లం పొడిని మినప పిండి గిన్నెలో వేసి రెండింటినీ బాగా కలిసేలా చేతులతో కలపాలి. బెల్లం -- మినప పిండి మిశ్రమం పూర్తిగా కలిసిపోయేలా చూసుకోవాలి.

సున్నుండలు చుట్టడానికి, నెయ్యిని కరిగించి పక్కన పెట్టుకోవాలి. మినప పిండి మిశ్రమానికి కొద్దికొద్దిగా కరిగిన నెయ్యిని కలుపుతూ ఉండలు చుట్టాలి. పిండి గట్టిగా పట్టుకున్నప్పుడు ఉండగా మారేంత నెయ్యి వేయాలి. చిన్న చిన్న ఉండలుగా చుట్టి ఒక ప్లేట్ లో పెట్టుకోవాలి. ఈ సున్నుండలు గట్టిగా, చక్కటి ఆకారంలో వచ్చే వరకు నెయ్యిని తగినంత కలుపుతూ ఉండాలి.

ఈ విధంగా తయారు చేసిన మినప సున్నుండలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ ఉంచుకుంటే నెల రోజుల వరకు తాజాగా ఉంటాయి. ఇవి పండుగలకు, ప్రయాణాలకు లేదా సాధారణ సమయాలలో బలమైన స్నాక్ గా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

## రోహిణి కార్తెలో వంకాయ తింటే ఏమవుతుందో తెలుసా..?



తెలుగు రాష్ట్రాల్లో భానుడు అగ్నిగోళాన్ని తలపిస్తున్నాడు. “రోహిణి కార్తెలో రోళ్లు పగులుతాయి” అనే సామెతను నిజం చేస్తూ.. అత్యంత పవర్‌ఫుల్ రోహిణి కార్తె ఎండలు దేశాన్ని, ముఖ్యంగా ఏపీ, తెలంగాణలను వణికించడానికి సిద్ధమయ్యాయి. జ్యోతిష్య, ఆయుర్వేద శాస్త్రాల ప్రకారం.. ఈ సమయంలో సూర్యుడి కిరణాలు భూమిపై నిట్టనిలువుగా పడటం వల్ల మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌కు మించి నమోదయ్యే అవకాశం ఉంది. ఈ ఎండల్లో ఆరోగ్యంగా ఉండటానికి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం అత్యవసరం. అయితే ఈ రోహిణి కార్తె తొలినాళ్లలో ఒక కూరగాయను మాత్రం అస్సలు ముట్టుకోకూడదని ఆయుర్వేద నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదేంటో కాదు.. మనందరికీ ఇష్టమైన వంకాయ. రోహిణి కార్తెలో వంకాయను ఎందుకు నిషేధించారో ఇప్పుడు తెలుసుకుందాం..ఆయుర్వేదం ప్రకారం వంకాయ వేడి శరీరానికి శత్రువు

సాధారణంగా వంకాయతో రకరకాల వంటకాలు చేసుకుని ఇష్టంగా తింటాం. కానీ ఆయుర్వేద శాస్త్రం ప్రకారం వంకాయ అనేది తీవ్రమైన వేడి స్వభావం కలిగిన కూరగాయ. రోహిణి కార్తెలోని ఈ మొదటి తొమ్మిది రోజులలో వంకాయను మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల బాడీలో ఇంటర్నల్ హీట్ విపరీతంగా పెరిగిపోయి, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

వంకాయ తినడం వల్ల వచ్చే సమస్యలు ఇవే..

జీర్ణక్రియ అస్తవ్యస్తం: రోహిణి కార్తెలో వాతావరణంలో ఉండే అధిక వేడి వల్ల మన జీర్ణవ్యవస్థ ఇప్పటికే చాలా బలహీనపడుతుంది. ఈ టైంలో వేడి, బరువైన ఆహారమైన వంకాయను తింటే అది అరగడానికి చాలా సమయం పడుతుంది. దీనివల్ల అజీర్ణం, తీవ్రమైన ఎసిడిటీ, గుండెల్లో మంట, చంచలత్వం, వాంతులు అయ్యే ప్రమాదం ఉంది.చర్మ సమస్యలు: వంకాయలోని ఉష్ణ తత్వం వల్ల ఈ రోజుల్లో చర్మంపై దద్దుర్లు, వేడి గడ్డలు, చెమటకాయలు లేదా విపరీతమైన దురద వంటి అలర్జీ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

మరి ఈ రోజుల్లో ఏం తినాలి? ఏం తాగాలి?

ఎండల తీవ్రతను తట్టుకుని శరీరం చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉండాలంటే రోహిణి కార్తె ముగిసే వరకు తేలికైన, నీటి శాతం ఎక్కువ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు:

నీటి శాతం ఉన్న పండ్లు: పుచ్చకాయ, మస్క్ మిలన్, దోసకాయలను ఎక్కువగా తీసుకోవాలి.

చల్లని పానీయాలు: రోజుకు రెండు మూడు సార్లు నిమ్మరసం, పల్చటి మజ్జిగ లేదా లస్సీ తాగడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది.

సీజనల్ ఫ్రూట్స్: ఈ కాలంలో లభించే తాజా పండ్లను తీసుకోవడం వల్ల వడదెబ్బ తగలకుండా కాపాడుకోవచ్చు.

కూరగాయల్లో వంకాయ టేస్ట్ వేరైనా.. ఈ కార్తె ముగిసే వరకు దానికి కాస్త దూరంగా ఉండటమే మీ ఆరోగ్యానికి శ్రీరామరక్ష. సాధ్యమైనంత వరకు చలవచేసే ఆహార పదార్థాలు తింటూ సురక్షితంగా ఉండండి.

## టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్

ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్‌కు వచ్చేసింది. ధర్మశాల వేదికగా జరుగుతున్న తొలి క్వాలిఫైయర్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. మంచు ప్రభావం ఉండే అవకాశం ఉండటంతో ఛేజింగ్‌కే మొగ్గు చూపాడు గిల్. లీగ్ దశలో ఆర్సీబీ, గుజరాత్ రెండు జట్లు కూడా తలో 18 పాయింట్లు సాధించి సత్తా చాటాయి. అయితే, మెరుగైన నెట్ రన్ రేట్ ఉండటంతో రజత్ పాటిదార్ సేన టేబుల్ టాపర్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడిన జట్టుకు మరో అవకాశం ఉంటుంది (క్వాలిఫైయర్-2 ఆడాల్సి ఉంటుంది). ఈ సీజన్‌లో ఇప్పటికే రెండుసార్లు తలపడగా, రెండు జట్లు చెరో మ్యాచ్ గెలిచి సమానంగా ఉన్నాయి. దీంతో ఈ మూడో పోరులో ఎవరు పైచేయి సాధిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

ఆర్సీబీకి విరాట్ కోహ్లీ అనుభవం కొండంత అండగా నిలుస్తోంది. కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా సూపర్ ఫామ్‌లో ఉండి ఆర్సీబీ 200 పైచిలుకు స్కోర్లను అలవోకగా బాదేస్తోంది. మరోవైపు గుజరాత్ టీమ్‌లో శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్ వంటి స్టార్ బ్యాటర్లు ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ బ్యాటర్లు.. గుజరాత్ పేసర్లయిన సిరాజ్, రబడాలను ఎలా ఎదుర్కొంటారనేది కీలకం కానుంది. అలాగే ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ కుమార్ (పర్పుల్ క్యాప్ హోల్డర్) స్పెల్ కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ధర్మశాల పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది. పైగా బౌండరీలు చిన్నవి కావడంతో 220-250 పరుగులు చేసినా సేఫ్ కాదని ఆర్సీబీ కెప్టెన్ పాటిదార్ అభిప్రాయపడ్డారు. గాయం నుంచి కోలుకున్న ఫిలిప్ సాల్ట్ ఆర్సీబీ జట్టులోకి రావడం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. అటు రషీద్ ఖాన్ మాయాజాలాన్ని అడ్డుకోవడం ఆర్సీబీ మిడిల్ ఆర్డర్‌కు పెద్ద సవాలే. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్‌కు.. భారీ స్కోరు లక్ష్యంగా ఆర్సీబీ బ్యాటర్లు రెడీ అవుతున్నారు.




గుజరాత్ టైటాన్స్ ప్లేయింగ్ 11 : సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, నిషాంత్ సింధు, జాసన్ హోల్డర్, రషీద్ ఖాన్, కుల్వంత్ ఖేజ్రోలియా, కగిసో రబడ, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేయింగ్ 11 : వెంకటేష్ అయ్యర్, విరాట్ కోహ్లి, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్ (కెప్టెన్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జాకబ్ డఫీ, జోష్ హాజిల్‌వుడ్, రసిఖ్ సలాం దార్.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా సంపుటి : 02 సంచిక : 180 బుధవారం 27- 05 - 2026 పేజిలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# ఖాదీ రంగంలో చరిత్రాత్మక రికార్డు

## రూ. 1.87 లక్షల కోట్ల అమ్మకాలు నమోదు





**న్యూఢిల్లీ,మే 26(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కేవీఐసీ) 2025-26 ఆర్థిక సంవత్సరంలో చరిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకాలు తొలిసారిగా రూ. 1.87 లక్షల కోట్లను దాటాయి.

గత 12 ఏళ్లలో ఉత్పత్తిలో 380%, అమ్మకాలలో 501% వృద్ధి నమోదైందని కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్ తెలిపారు. ఉపాధి అవకాశాలు కూడా 56% పెరిగి 2.04 కోట్ల మందికి చేరుకున్నాయి.'వోకల్ ఫర్ లోకల్', 'లోకల్ టు గ్లోబల్', 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాల ప్రభావంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడిందని ఆయన పేర్కొన్నారు.

# దేశం గర్వించేలా పర్యావరణ హితంగా నిర్వహిస్తాం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** గోదావరి పుష్కరాలను పర్యావరణ హితంగా నిర్వహించే బాధ్యతను తాను తీసుకున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆయన సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఉదయం 6 గంటల నుంచే ఆయన పర్యటన మొదలైంది. పునర్నిర్మాణంలో ఉన్న పుష్కరఘాట్ నుంచి బోటులో బయల్దేరి కోటి లింగాల ఘాట్ వరకూ వివిధ స్నానాల రేవులను పరిశీలించారు. మురుగునీటి నిర్వహణ కేంద్రమైన నల్లా చానల్ వద్ద ఆ ప్రాంతంలోని నీటి నమూనాలను అక్కడికక్కడే పరీక్షలు చేయించారు. నీటి పరిస్థితిని వీడియో తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను దేశం గర్వించేలా నిర్వహిస్తామన్నారు. కాలుష్య రహిత గోదావరి థీమ్‌తో ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పర్యావరణ విభాగం తాను చూస్తున్న శాఖ పరిధిలోనే ఉన్నా నిధులు లేవని చెప్పారు. గోదావరి పుష్కరాలకు చేసే ఖర్చు నుంచే రాబడి వచ్చే విధంగా ప్రణాళికలు ఉండాలన్నారు. తల్లిలాంటి గోదావరిని కాలుష్యం నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉ ందన్నారు. ఈ రోజు (సోమవారం) నుంచి రాజమహేంద్రవరాన్ని ప్లాస్టిక్ రహిత సిటీగా ప్రకటిస్తున్నామని చెప్పారు. పుష్కరాలు నిర్వహించే 6 జిల్లాల పరిధిలోని 274 గ్రామాల్లో రూ. 8,600 కోట్ల ప్రతిపాదనలతో 7,360 పనులు చేపట్టాల్సి ఉందని చెప్పారు. గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది వస్తారనే అంచనా ఉండడంతో నదీ పరీవాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో రేవులను కూడా అభివృద్ధి చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పరీవాహక



ప్రాంతాల్లోని గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 100 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్‌కు చేరుకున్న పవన్ కల్యాణ్... పుష్కరాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పుష్కరాల నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, తమ ప్రణాళికలను కలెక్టర్ కీర్తి చేకూరి వివరించారు. కాగా, అంతకుముందు నల్లా చానల్‌ను పరిశీలిస్తున్న సమయంలో పవన్ కల్యాణ్ స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. వారితో సెల్ఫీలు దిగారు. విజ్జేశ్వరం-సిద్ధాంతం ఏటిగట్టును కూడా పరిశీలించారు. సాయంత్రం జిల్లాకు చెందిన పార్టీ ముఖ్యులతో సమావేశమయ్యారు. మంగళవారం పార్టీలో చేరికలపై సమీక్షించి అనంతరం కాకినాడ వెళ్లనున్నారు.

# 3 రోజుల్లో 50 వేల టన్నుల అక్రమ తవ్వకం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** మా తాత సుద్దపూస.. అంటూ వైఎస్ జగన్ మాటలు ఎంత బూటకమో శాసనసభాసంఘం నివేదిక బట్టబయలు చేసింది. ఉమ్మడి కడప జిల్లా మంగంపేటలోని బెరైటీస్ గనుల్లో రాజారెడ్డి చేసిన అక్రమాలను 1993లోనే హౌస్ కమిటీ తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. మూడ్రోజుల్లోనే 50 వేల టన్నులు అక్రమంగా తవ్వి తరలించుకుపోయారని తేల్చిచెప్పింది. ఆ నివేదికను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మీడియాకు విడుదల చేశారు. మంగంపేటలో వైఎస్ కుటుంబ అక్రమ మైనింగ్‌పై ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో 1991 సెప్టెంబరు 6న అప్పుడు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు, మరో 10 మంది సభ్యులు ప్రశ్నించారు. సంబంధిత శాఖ మంత్రి సంతృప్తికరంగా సమాధానం ఇవ్వకపోవడంతో మరింత లోతైన విచారణ కోసం హౌస్ కమిటీ వేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. దీనికి స్పీకర్, సీఎం అంగీకరించారు. కమిటీ చైర్మన్‌గా బి.శేషశయనరెడ్డి ఉండగా.. సభ్యులుగా కోమటి భాస్కరరావు, టి.వెంకయ్య, పి.నరసింహారెడ్డి, జె.రాఘవరావు, కోనేరు రంగారావు, వి.శివరామకృష్ణారావు, పి.ఇంద్రారెడ్డి, ఎంవీ కృష్ణారావు, జి.యాదగిరిరెడ్డి, డి.రాజగోపాల్, సి.నర్సిరెడ్డి, వి.జగపతిరావు ఉన్నారు. కమిటీ తన నివేదికను 1993 మే 24న అసెంబ్లీకి సమర్పించింది.జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) 1974-78 మధ్య జరిపిన పరిశోధనల్లో మంగంపేట, అనంతరాజుపేట గ్రామాల్లో 72 మిలియన్ టన్నుల బూడిద రంగు బెరైటీస్ నిల్వలు ఉన్నట్లు తేలింది. ఈ రకమైన బెరైటీస్ ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైనది కావడంతో భావి తరాల పరిశోధనల కోసం 36 ఇన్‌టు 30 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న మైనింగ్ ప్రాంతాన్ని 1982లో జాతీయ స్మారక చిహ్నంగా జీఎస్ఐ గుర్తించింది. ఆ గుర్తించిన ప్రాంతంలో.. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ)కి చెందిన 0.22 ఎకరాల భూమి, వైఎస్ రాజారెడ్డికి చెందిన శ్రీవిజయలక్ష్మి మినరల్ ట్రేడింగ్ కంపెనీ లీజులో ఉన్న 0.05 ఎకరాల భూమి(సర్వే నంబరు 70/3,5) ఉన్నాయి. ఈ స్థలాన్ని మైనింగ్ చేయకుండా భద్రపరిచే బాధ్యతను ఏపీఎండీసీకి అప్పగించారు. ఆ కంపెనీ లీజు 1986 డిసెంబరు 11తోనే ముగియగా.. ఏపీఎండీసీ లీజు కూడా 2004 జూలై 19న ముగిసింది. అయితే జీఎస్ఐ స్మారకంగా గుర్తించిన ప్రాంతంలోనే గాక.. చుట్టుపక్కల కూడా పెద్ద ఎత్తున అక్రమంగా తవ్వేయడంతో స్మారక చిహ్నంగా గుర్తించిన ప్రాంతం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని సభాసంఘం పేర్కొంది. జాతీయ స్మారకం ఏర్పాటుకు జీఎస్ఐ నిధులివ్వకపోవడంతో ఆ ప్రాంతానికి రక్షణ కరువైందని, దీంతో విచ్చలవిడిగా అక్రమ తవ్వకాలు చేపట్టారని నివేదికలో స్పష్టం చేసింది. మంగంపేటలో నియమితులైన నాటి మైనింగ్ శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం.. 1990 జనవరి 13-15 మధ్య కేవలం మూడు రోజుల్లో సుమారు 50 వేల టన్నుల బెరైటీస్ ను అక్రమంగా తవ్వి తరలించేశారు. ఈ విషయంలో రాజారెడ్డికి ఏపీఎండీసీ కూడా సహకరించింది (అధికారిక రికార్డుల ప్రకారం.. 25 వేల టన్నుల బెరైటీస్ ను అక్రమంగా తవ్వినందుకుగాను శ్రీవిజయలక్ష్మి మినరల్ ట్రేడింగ్ కంపెనీ, ఏపీఎండీసీపై చెరి రూ. 24.20 లక్షల చొప్పున జరిమానా వి?ధించాలని సభాసంఘం సిఫారసుచేసింది. ఆ మేరకు గనుల శాఖ డిమాండ్ నోటీసులు జారీ చేసింది. అయితే ఆ సంస్థలు దీనిని కూడా చెల్లించకుండా వివాదాస్పదం చేశాయి). ఏపీఎండీసీ, రాజారెడ్డి ఇద్దరూ స్మారక చిహ్న ప్రాంతంలో మైనింగ్ చేశారని అసిస్టెంట్ జియాలజిస్ట్ సైతం నివేదిక ఇచ్చారు. డిప్యూటీ డైరెక్టర్ హెచ్చరించిన తర్వాత ఏపీఎండీసీ ఆపినప్పటికీ.. రాజారెడ్డి యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు కొనసాగించారు. మెస్సర్స్ గింపెక్స్ కంపెనీ లిమిటెడ్ కూడా బెరైటీస్ అక్రమ మైనింగ్, రవాణాకు పాల్పడింది. వారు కోర్టు నుంచి దక్కించుకున్న 10 రోజుల స్టే వ్యవధిలోనే సుమారు 30 వేల టన్నుల బెరైటీస్‌ను అక్రమంగా తరలించారు. స్మారక చిహ్నానికి కేటాయించిన ప్రాంతం కుదించుకుపోయినట్లు సభాసంఘం గుర్తించింది. 25 వేల టన్నుల నష్టం జరిగినట్లు నిర్ధారించింది. ప్రత్యామ్నాయ లెక్కింపుల ప్రకారం 38 వేల టన్నుల వరకు నష్టం వాటిల్లి ఉ ంటుందని అంచనా వేసింది. అయితే ఇంతకు మూడింతలు ఎక్కువగా అక్రమ మైనింగ్ జరిగిందనేది టీడీపీ నేతల అభియోగం.



# అధికారుల మామూళ్లు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** పేదల జేబుకు చిల్లు పెట్టకూడదనే సానుకూల ఉద్దేశంతో ప్రభుత్వం 'క్వార్టర్ రూ. 99' ధరతో కొన్ని మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చింది. క్షేత్రస్థాయిలో ఈ బ్రాండ్ల మద్యం హాట్ కేకుల్లా అమ్ముడవుతోంది. ఈ డిమాండ్‌ను కొందరు అధికారులు క్యాష్ చేసుకుంటున్నారు. బేవరేజెస్ కార్పొరేషన్ నుంచి మద్యం డిపోలకు వెళ్తున్న ఈ బ్రాండ్లను షాపులకు సమానంగా పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. బేవరేజెస్ కార్పొరేషన్ ఒక డిపోకు పంపిన మద్యాన్ని ఆ డిపో పరిధిలోని బార్లు, షాపులకు విక్రయిస్తారు. లైసెన్సీలు పెట్టుకునే ఇండెంట్ ఆధారంగా కేటాయిస్తారు. అయితే, క్వార్టర్ రూ. 99 బ్రాండ్ల ధర తక్కువ కావడంతో వాటికి భారీ డిమాండ్ ఉంది. షాపుల లైసెన్సీలు వాటికోసం ఎగబడుతున్నారు. కార్పొరేషన్ నుంచి వచ్చే ఈ బ్రాండ్ల సరుకును కొంత డిపోల్లోనే ఉంచి మిగిలిన దానిని షాపులకు అమ్ముతున్నారు. అయితే.. ఈ క్రమంలో కొన్ని షాపుల లైసెన్సీలు సకాలంలో కొనుగోలుకు రాకపోతే ఆ కోటా కూడా డిపోల్లోనే మిగిలిపోతోంది. తొలుత మిగిల్చిన దానిని, ఆ తర్వాత లైసెన్సీలు కొనకపోవడం వల్ల మిగిలిన దానిని కలిపి డిపోల అధికారులు తమకు నచ్చిన వారికి అమ్ముతున్నారు. దీనికోసం ఒక్కో కేసుకు రూ. 100 చొప్పున మామూళ్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో డిపోల అధికారులు ఈ మద్యం అమ్మకాల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ బ్రాండ్లకు డిమాండ్ ఉ ందని, వాటిని ఇవ్వాలంటే 'మా కేంటి?' అని అడిగి మరీ వసూలు చేస్తున్నట్టు తెలిసింది.

18 శాతానికి అమ్మకాలు

ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన కొత్తలో క్వార్టర్ రూ. 99 బ్రాండ్లు రాష్ట్రంలోకి వచ్చాయి. నాణ్యమైన మద్యం కేవలం రూ. 99కే లభిస్తుండటంతో వినియోగదారులు వాటిని భారీగా కొనుగోలు చేశారు. దీంతో మొత్తం అమ్మకాల్లో ఆ బ్రాండ్ల వాటా 30 శాతానికి చేరింది. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. దీంతో ఆ తర్వాత ఎక్సైజ్ శాఖ ఆ బ్రాండ్లను క్రమంగా తగ్గించింది. దీంతో వాటి వాటా 18శాతానికి చేరింది. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన కీలక విధానాలు, ఆదాయ వృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై సోమవారం మిశ్రిత విధానంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. రాష్ట్రంలో అమలులో ఉన్న ఎక్సైజ్ విధానం, దాని అమలు తీరుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. లైసెన్స్ రుసుముల సవరణ, మద్యం దుకాణాల పునర్విభజన, వ్యాపారుల ఆర్థిక స్థిరత్వం, పారదర్శకత పెంపు వంటి అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. రవాణా, ప్యాకేజ్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో బీరు, మద్యం ధరల సవరణ అంశాన్ని కూడా సమావేశంలో చర్చించారు. విమానాశ్రయాల్లో మద్యం విక్రయ కేంద్రాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపుల బలోపేతం వంటి అంశాలపై సమీక్షించారు.

# ఆమె డైరెక్టర్‌గా ఉన్న కంపెనీలోకి మద్యం కుంభకోణం డబ్బులు?



**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని సతీమణి జానకీలక్ష్మికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 27న విచారణకు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. గతంలోనే ఈడీ ఆమెకు నోటీసులు ఇవ్వగా.. తాజాగా మరోసారి నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. ఈ నోటీసులతో తన సతీమణికి సంబంధం లేదని, నాడు స్థాపించిన సంస్థల్లో జానకీలక్ష్మి ఒక డైరెక్టర్‌గా ఉన్నారని, ప్రస్తుత నోటీసులు సంస్థలకు ఇచ్చినవేగాని.. వ్యక్తిగతం ఆమెకు వచ్చినవి కాదని ఎంపీ చెప్పారు. మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి సంబంధించిన ప్రైడ్ ఇన్‌ఫ్రాకాన్ ఎల్ఎల్‌పీ సంస్థలో జానకీలక్ష్మి డైరెక్టర్‌గా ఉ న్నారు. ఈ కంపెనీలో పెట్టిన పెట్టుబడులకు సంబంధించి ఈడీ ఆరా తీస్తోంది. దీనిపై చిన్ని మీడియాతో మాట్లాడుతూ.. ప్రైడ్ ఇన్‌ఫ్రాకాన్ ద్వారా రూ. 35 లక్షల లావాదేవీలు జరిగాయని, రాజ్ కసిరెడ్డి సంగతి తెలిశాక 2022లో కంపెనీ నుంచి బయటకు వచ్చేశామని తెలిపారు. ఆ లావాదేవీకి సమాధానం కోరుతూ ఈడీ నోటీసు పంపిందని, కంపెనీకి వచ్చిన నోటీసుపై కచ్చితంగా వివరణ ఇస్తామన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థకు ఈడీ నుంచి నోటీసు వస్తే లిక్కర్ స్కాంతో ముడి పెట్టి వివాదం చేయడం సమంజసం కాదని చిన్ని అన్నారు.

# అసైన్డ్ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌కు ఒరిజినల్/సర్టిఫైడ్ పట్టా సమర్పించాలి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** అసైన్డ్ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ప్రభుత్వం పేర్కొన్న పత్రాలను తప్ప మరే ధ్రువీకరణ పత్రాలను రిజిస్ట్రేషన్ అధికారులు అడగకూడదని పేర్కొంది. తమ ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ కోసం లబ్ధిదారుడు రెవెన్యూ అధికారి జారీచేసిన ఒరిజినల్ పట్టా లేదా సర్టిఫైడ్ కాపీని తప్పనిసరిగా సమర్పించాలని, ఆ భూమిని ఇంటి స్థలంగానే కేటాయించినట్లు నిరూపించాలని పేర్కొంది. ఒకవేళ లబ్ధిదారుడు నకిలీ పత్రాలు సమర్పిస్తే తక్షణమే ఆ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేస్తారు. రిజిస్ట్రేషన్ చట్టం–1908లోని 82, 83 సెక్షన్ల ప్రకారం సివిల్, క్రిమినల్ చర్యలు ఉంటాయని తీసుకుంటారని హెచ్చరించింది. ఉత్తర్వుల్లో పేర్కొన్న నిబంధనల ప్రకారం..

దరఖాస్తుదారు తమ స్థలం ఒరిజినల్ పట్టాను దరఖాస్తుతో పాటు తప్పనిసరిగా సమర్పించాలి. ఆ ఒరిజినల్ పట్టా జారీచేసిన తేదీ నుంచి కనీసం 10 సంవత్సరాలు గడిస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తారు.

లబ్ధిదారుడు గ్రామపంచాయతీ/మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ జారీచేసిన ఇంటి పన్ను రశీదు లేదా ఇతర రికార్డులు సమర్పించాలి.


రిజిస్ట్రేషన్ ప్రక్రియ సంబంధిత సర్వే నెంబర్/బ్లాక్ నెంబర్‌తో పాటు నిర్దిష్ట ప్లాట్ నెంబర్ ఆధారంగా జరగాలి. ప్లాట్ నెంబర్ ప్రస్తావన లేకుండా కేవలం సర్వే/బ్లాక్ నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయకూడదు.

రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకున్న వ్యక్తి అసలు కేటాయింపుదారులా లేక వారి చట్టపరమైన వారసులా అనేది నిర్ధారించుకోవాలి. ఒకవేళ దరఖాస్తును చట్టపరమైన వారసులు తీసుకొస్తే.. అలాంటి సమయంలో అసలు కేటాయింపుదారు మరణ ధ్రువీకరణ పత్రం, వారి బంధుత్వాన్ని ధ్రువీకరిస్తూ రెవెన్యూ అధికారి ఇచ్చిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను జతపరచాలి.

ప్రభుత్వం నోటిఫై చేసిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్ లేదా ఇతర పథకాల కింద ఇప్పటికే క్రమబద్ధీకరించిన లేదా లావాదేవీలు జరిగిన ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్లకు ఎలాంటి అదనపు డాక్యుమెంట్లు అవసరం లేకుండానే సబ్‌రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్ చేయాలి.

ఒకసారి ఆస్తి రిజిస్టర్ అయిన తర్వాత మళ్లీ లావాదేవీలు నిర్వహించాలంటే 90రోజులు ఆగాల్సిందే.

# ఓవర్‌లోడ్, అత్యధిక ఉష్ణోగ్రతలతో.. టపాసుల్లా పేలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** వేసవి ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలకు అనధికార విద్యుత్ కోతలు మరింత నరకం చూపిస్తున్నాయి. ఓవర్‌లోడుకుతోడు 45 డిగ్రీలకుపైబడి నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడమే దీనికి కారణం. అసాధారణ వాతావరణ పరిస్థితుల వల్ల విపరీతమైన ఈదురుగాలులతో లైన్లు తెగిపోతున్నాయి. దీంతో కరెంటు రాక..పోకల తీరు సందిగ్ధంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో వివిధ సబ్‌స్టేషన్లలో సుమారు 22 ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయాయని, సుమారు 30కిపైగా ప్రాంతాల్లో 33 కేవీ లైన్లు, 132 కేవీ లైన్లు తెగిపోయాయని విద్యుత్‌శాఖ అధికారులు వెల్లడించారు. విద్యుత్తు సరఫరా పరంగా ఇబ్బందులు లేకున్నా, నిర్వహణ లోపాలను సరిదిద్దలేకపోవడంతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిరోజుల క్రితం సత్తెనపల్లిలో 132 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ పేలి ఇద్దరు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. ఓవర్‌లోడు కారణంగా పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న సమయంలో అది మరోసారి పేలిపోవడంతో ఈ ఘటన జరిగింది. ఆదివారం విజయవాడలోని మహానాడు ప్రాంతంలో 33 కేవీ లైన్ తెగిపోయింది. వాస్తవానికి ఆ ప్రాంతానికి మాత్రమే విద్యుత్తు సరఫరా నిలిచిపోవాల్సి ఉండగా, విజయవాడ నగరంలో మూడోవంతు సుమారు రెండు గంటలకుపైగా అంధకారంలోనే ఉండిపోయింది.దీనికి కారణం.. గుణదల 220 కేవీ నుంచి నగరంలోను.. శివారు ప్రాంతాల్లోను ఉన్న వివిధ 33 కేవీ సబ్‌స్టేషన్లకు 15 ఫీడర్లు (లైన్లు) అదే మార్గంలో వెళుతుండటమే. ఒక్క లైనును సరిచేయడానికి సుమారు 8 ఫీడర్లను అధికారులు నిలిపివేయాల్సి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. 220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి ఇతర సబ్ స్టేషన్లకు వెళ్లే ఫీడర్లన్నింటినీ కలిపి ఒకే పోల్ మీదుగా తీసుకెళుతుండటంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు సరిచేసేందుకు మిగిలిన సబ్‌స్టేషన్లకు కూడా విద్యుత్తు సరఫరా నిలిపివేయాల్సి వస్తోంది. బలమైన ఈదురుగాలులు కారణంగా విద్యుత్తు స్తంభాలు నేలకొరగడం, 132 కేవీ లైన్లు తెగిపడుతున్నాయి. మరోవైపు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది కొరత కూడా విద్యుత్తుశాఖను తీవ్రంగా వేధిస్తోంది. దీంతో చాలాచోట్ల 3–4 గంటలపాటు అనధికార కోతలు కొనసాగుతున్నాయి. ఇటీవలే 625 విద్యుత్తు ఏఈ పోస్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాగా, గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 వరకు సబ్‌స్టేషన్లను నిర్మించింది. అయినా.. మరో 600 వరకు సబ్‌స్టేషన్ల అవసరం ఉంది. లేకుంటే ఉన్న వాటిపై ఓవర్‌లోడుతో విద్యుత్తు అంతరాయాలు తప్పవు. ప్రస్తుతం ఆర్‌డీఎ?సఎస్ కింద రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, కొత్త లైన్ల నిర్మాణం జరుగుతోంది.

# ఆ హత్యతోనే ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిన వైఎస్ కుటుంబం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబం.. రాయలసీమ సంపదను దోచేసిన దోపిడీగాళ్ల కుటుంబమని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హత్యారాజకీయాలను మొదలుపెట్టిందే ఆ కుటుంబమన్నారు. ఉమ్మడి కడప జిల్లా కోడూరు నియోజకవర్గం మంగంపేటలో లభించే విలువైన ఖనిజం బెరైటీస్ (ముగ్గురాయి) కోసం జగన్ తాత రాజారెడ్డి సొంత ఊరైన పులివెందులను వదిలి కోడూరు నియోజకవర్గానికి వలసవచ్చి అక్కడ మైన్స్ యజమాని వెంకట నరసయ్య వద్ద పనిలోకి చేరారని.. చివరకు తిండి పెట్టిన యజమానినే చంపేసి ఆ మైన్స్‌ను అక్రమంగా దక్కించుకున్నాడని తెలిపారు. ఆ హత్యతోనే వైఎస్ కుటుంబం రాజకీయంగా.. ఆర్థికంగా ఎదగడం మొదలైందన్న విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలన్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాయలసీమ సంపదను వైఎస్ కుటుంబం దోచేసిందన్నారు. ఆ ప్రాంత ప్రజలను కడగండ్ల పాల్జేసిన రాక్షసులని విమర్శించారు. 1978లో 7.5 ఎకరాలను విజయలక్ష్మి మినరల్స్ ట్రేడింగ్ కంపెనీ పేరిట వైఎస్ కుటుంబం లీజుకు తీసుకుని.. చుట్టుపక్కల ఉన్న వందలాది ఎకరాల ప్రైవేటు భూముల్లోనూ అక్రమంగా మైనింగ్ చేసి కోట్లాది రూపాయలు సంపాదించుకోవడం మొదలుపెట్టిందని వివరించారు. అడుగడుగునా రక్తచరిత్రతో నిండిన తమ కుటుంబాన్ని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంగా ఈ తరానికి జగన్ ఎక్కడ పరిచయం చేస్తారోనన్న భయంతో ఈ విషయాలను ప్రజల ముందు ఉంచాల్సి వస్తోందన్నారు. మంత్రి ఇంకా ఏం చెప్పారంటే..

విజయలక్ష్మి మినరల్స్ నుంచి సందూర్ పవర్ వరకు..

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ఎంపీగా.. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ సీఎంగా ఉన్న సమయంలో అసెంబ్లీలో వైఎస్ కుటుంబ అక్రమ మైనింగ్‌పై తీవ్ర దుమారం రేగింది. దీంతో సభాసంఘాన్ని నియమించారు. ఆ హౌస్ కమిటీ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన నివేదికలో వైఎస్ కుటుంబం చేసిన తప్పులను బట్టబయలు చేసింది. విజయలక్ష్మి మినరల్స్ పేరుతో 25 వేల టన్నుల ముగ్గురాయిని అక్రమంగా తవ్వి తరలించుకుపోయారు. దీనివల్ల ప్రభుత్వానికి సుమారు రూ.50 లక్షలు నష్టం వాటిల్లింది. అందులో ఏపీఎండీసీ నుంచి రూ.24.21 లక్షలు, విజయలక్ష్మి మినరల్స్ నుంచి రూ.24.21 లక్షలు కట్టాలని డిమాండ్ నోటీసులు జారీచేసినా.. ఆ మొత్తం కట్టకుండా అప్పట్లో వైఎస్ తన అధికారబలాన్ని ఉపయోగించిన విషయం అప్పటి తరం రాజకీయ నాయకులందరికీ తెలుసు. విజయలక్ష్మి మినరల్స్‌తో ఆ రోజు చిన్న అవినీతి మొక్కలా ప్రారంభమైన వైఎస్ కుటుంబ ప్రస్థానం.. నేడు సందూర్ పవర్, భారతీ సిమెంట్స్, మీడియా సంస్థల వరకు ఎదిగింది.

కొత్త సీసాలో పాత సారా..



జగన్ రాష్ట్రానికి హనీమూన్ నాయకుడిగా తయారయ్యాడు. 2024 ఎన్నికల తర్వాత ఈ 24 నెలల్లో ఆయన 10 నుంచి 15 సార్లు మాత్రమే ప్రెస్‌మీట్లు పెట్టారు. ఆయన ఎప్పుడు బయటకు వచ్చినా 40 ఏళ్ల నాటి పాత విషయాలనే.. పాత సారాని కొత్త సీసాలో నింపినట్లుగా చెబుతుంటారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక నిత్యం అక్కసు వెళ్లగక్కుతున్నారు. నాలుగు రోజుల క్రితం లండన్ టూర్ ముగించుకుని రాగానే ప్రెస్ మీట్ పెట్టారు. మా తాత, తండ్రి, చిన్నాన్నను చంపిందెవరో తెలుసా అంటూ చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం చేశారు. జగన్ తాత ఎలా చనిపోయాడో కడప జిల్లాలో అందరికీ తెలుసు. తండ్రి హత్యను ఎన్ని రకాలుగా రాజకీయంగా వాడుకోవాలో అన్ని రకాలుగానూ వాడుకున్న కొడుకుగా ఆయన రికార్డు సాధించాడు. ఇక బాబాయ్ హత్య విషయానికి వస్తే.. 'హూ కిల్డ్ బాబాయ్' అని గూగుల్‌ను అడిగితే ఇట్టే సమాధానం లభిస్తుంది. ప్రతిపక్షంలో ఉంటూ హత్యారాజకీయాలు చేయడం జగన్‌కే చెల్లింది.

జగన్ చెల్లని రూపాయి..

ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్లుగా.. మహానాడు ప్రారంభం రోజునే వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం పెట్టారు. ఈ కార్యక్రమం మహానాడుకు దిష్టిచుక్కలాంటిది. నేను కడప ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలిచినవాడినే.. గతంలో మీ(జగన్)తో కలిసి చాలా ఏళ్లు ప్రయాణం చేశాను. అందుకే చెబుతున్నాను.. చంద్రబాబులాంటి పెద్దమనిషిపై నిందలు వేసేటప్పుడు పూర్వాపరాలు ఆలోచించి, ఇంగితజ్ఞానంతో మాట్లాడాలి. లేకుంటే మీరే రోడ్డునపడతారు. చెల్లని రూపాయుగా మారిన జగన్‌ను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. ఇప్పటికైనా ఆయన చిత్తశుద్ధితో ప్రతిపక్ష పాత్ర పోషించాలి. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలూ అసెంబ్లీకి రావాలి. మంచి సలహాలిస్తే స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధం. అసెంబ్లీకి రాకుండా ప్రెస్‌మీట్లతో ప్రభుత్వంపై బురదజల్లాలని చూడడం సరికాదు.

# జెన్-జీ, జెన్-ఆల్ఫా చదువులకు అండగా ఉంటాం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 26:** యువత కలల్ని నిజం చేసే బాధ్యతను మేం తీసుకుంటాం. పెద్దలు, టీనేజర్లు, జెన్–ఆల్ఫా, జెన్–జీ... ఇలా తరానికి, తరానికి ఆలోచనలు పూర్తిగా మారిపోతున్నాయి. మీ ఆశయాలేంటి? ఏవిధంగా చదువుకుంటారో చెప్పండి. మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది' అని రాష్ట్రంలోని యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. విజయవాడలో కొత్తగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కళావేదికలో సోమవారం నిర్వహించిన 'ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్–2026'లో సీఎం ప్రసంగించారు. దేశ ఆర్థిక రంగానికి ఎంఎస్‌ఎంఈలే వెన్నెముఖ అని చెప్పారు. యువత కలల సాకారానికి ఎంఎస్‌ఎంఈ రంగమే సరైన వేదిక అని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20.77 లక్షల ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయని వెల్లడించారు.అయితే రాష్ట్రంలో 1.30 కోట్ల కుటుంబాలున్నాయని, కాబట్టి రాష్ట్రంలో ఒక కోటి ఎంఎస్‌ఎంఈ యూనిట్లు ప్రారంభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేస్, రైల్వేస్ ద్వారా లాజిస్టిక్స్, అవసరమైన నీరు, కరెంట్... ఇలా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్‌ఎంఈలకు మాత్రమే ఉందన్నారు. కాబట్టి 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యం తప్పకుండా జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

పాలసీలు తెచ్చి ప్రోత్సహిస్తున్నాం

'రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల ఎంఎస్‌ఎంఈల ద్వారా తయారైన ఉత్పత్తులు ప్రపంచ విపణికి చేర్చేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈ, ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ, ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలను తీసుకువచ్చి.. ఈ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. కేవలం 23 నెలల్లో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి.. 23 లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత మా ఎన్‌డీఏ ప్రభుత్వానికే దక్కుతుంది. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలి. ఈ ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ సరికొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలవాలి. పారిశ్రామిక యూనిట్లను పెద్దఎత్తున ఏర్పాటు చేసే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్‌ఎంఈ పారిశ్రామిక పార్కు చొప్పున 175 ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 100 పార్కులకు శంకుస్థాపనలు చేయగా.. 19 పార్కులకు ప్రారంభోత్సవాలు చేశాం. ఇవాళ మరో 38 ఎంఎస్‌ఎంఈ పార్కులకు శంకుస్థాపనలు చేశాం. ఈ 138 పారిశ్రామిక పార్కులు సిద్ధమవ్వగా, మిగిలిన వాటిని జూలై నాటికి శంకుస్థాపనలు చేసి అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. ఈ పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు భూములు ఇచ్చిన రైతులకు కూడా న్యాయం చేయాలి. రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు మెటా, అమెజాన్, జోహో లాంటి సంస్థలతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు యువత భవిష్యత్తుకు, ఉపాధికి, నైపుణ్యాలకు కొత్త దారుల్ని సృష్టిస్తాయి. మారుతున్న టెక్నాలజీ.. ఉద్యోగాల స్వరూపాలకు అనుగుణంగా టెక్నాలజీ స్కిల్ బిజినెస్ ఇంటిగ్రేషన్ మోడల్‌ను అనుసరిస్తున్నాం. ఆ?ధునిక టెక్నాలజీ ఎకోసిస్టమ్ ద్వారా రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. జెన్–జీ, జెన్–ఆల్ఫా, టీనేజర్లకు మేలు కలిగేలా వారి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల ద్వారా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. ప్రధాని మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' అన్న నినాదాన్ని నిజం చేసేలా తయారీ రంగంపై దృష్టి పెట్టాం. సైనింగ్ – గ్రౌండింగ్ – ఓపెనింగ్ విధానంలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ ద్వారా స్టార్టప్ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలు, నిపుణులు, బ్యాంకులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, లబ్ధిదారులు ఒకే వేదికపైకి వచ్చారు. 'వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కింద పెద్దఎత్తున పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు కావాలి. రాష్ట్రంలోని ఎంఎస్‌ఎంఈ యూనిట్లకు రూ.558 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్స్



ఎంటర్‌ప్రెన్యూర్ ప్రోగ్రాం కింద రూ. 300 కోట్లు కేటాయిస్తున్నాం. రూ. 200 కోట్లతో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్నాం. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళల్ని ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా తీర్చిదిద్దుతాం. మహిళా సంఘాల దగ్గర ప్రస్తుతం రూ. 28 వేల కోట్ల కార్పస్ ఫండ్ ఉంది. ఏపీ నుంచి 100 యూనికార్న్ కంపెనీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు.. కొత్త ఒప్పందాలు

రాష్ట్రవ్యాప్తంగా 38 కొత్త ఎంఎస్‌ఎంఈ పార్కులకు ఈ 'ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. రూ. 200 కోట్లతో 45 ఎంఎస్‌ఎంఈ క్లస్టర్ల అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారు. కుప్పం, మంగళగిరి, పిఠాపురాల్లో 'రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ (ఆర్‌ఎ?సవీసీ) విస్తరణ కేంద్రాలను ప్రారంభించారు. లక్ష సూక్ష్మ పరిశ్రమలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఆధారిత డిజిటల్ మార్కెటింగ్, ఉపాధి అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలకు మెటా సంస్థతో, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 10 వేలకు పైగా ఎంఎస్‌ఎంఈ ఉత్పత్తులను అంతర్జాతీయ ఈ–కామర్స్ మార్కెట్‌తో అనుసంధానం చేస్తూ అమెజాన్ సంస్థతో, వ్యాపార సాఫ్ట్‌వేర్ కొనుగోలుకు రూ.50 వేల విలువైన వాలెట్ క్రెడిట్లను అందించేందుకు జోహోతో పాటు వివిధ సంస్థలతో ఈ 'ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ వేదికగానే ఏపీ ఎంఎస్‌ఎంఈడీసీ ఒప్పందాలు కుదుర్చుకుంది.

అంబేద్కర్ కళావేదిక...

ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్‌కు ముందు 4.4 ఎకరాల విస్తీర్ణంలో 1.45 లక్షల చదరపు అడుగుల వైశాల్యంతో నిర్మించిన అంబేద్కర్ కళావేదికను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఒకేసారి 1500 మంది హాజరై కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను తీర్చిదిద్దిన అధికారులను అభినందించారు.

'బిజినెస్ రూల్స్' మారుస్తాం

ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

ప్రజలకు వేగవంతంగా.. సరళంగా సేవలందించడం కోసం బిజినెస్ రూల్స్‌ను మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. టెక్నాలజీ పూర్తిగా అందుబాటులోకి వచ్చినందున ప్రభుత్వ సేవలు ప్రజలకు సులువుగా అందేలా చూడాలని, ఇందుకు అనుగుణంగా ప్రభుత్వ మార్గదర్శకాలను సరళీకృతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌తో పాటు వివిధ శాఖల పనితీరును సీఎం సమీక్షించారు. 'ప్రజలకు అందించాల్సిన సేవలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నాం. దాని ఆధారంగా ఆధికారులు, ఉద్యోగుల పనితీరును అంచనా వేస్తున్నాం. మరింత శ్రద్ధ పెట్టాలి. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఎలాంటి ఇబ్బందులూ ఉండకూడదు' అన్నారు.

# ఈదురు గాలులతో భయంకరమైన తుఫాను



క్రైం కౌంటర్ న్యూస్ మే 26: కర్నూలు జిల్లాలో గాలివాన బీభత్సం సృష్టించింది. కర్నూలు నగరంలో పాటుగా ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. వర్షానికి భారీ ఈదురుగాలులు తోడుకావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఎక్కడ చూసినా హోర్డింగులు, ఫ్లెక్సీలు, చెట్లు, చెట్లకొమ్మలు, విరిగి పడటంతో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. కర్నూలు జిల్లాలోని 5 మండలాలు, 29 గ్రామాల్లో గాలివాన ధాటికి విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని విద్యుత్ అంతరాయం ఏర్పడింది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం 10 గంటల తర్వాత చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరించారు. విద్యుత్‌శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపాదికన విద్యుత్‌లైన్ల మరమ్మతు పనులు చేపట్టారు. విద్యుత్ లేకపోవడంతో ప్రజలు కనీస అవసరాలకు అల్లాడిపోయారు. కొన్ని ప్రాంతాల్లో 24 గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

విద్యుత్‌శాఖకు రూ. 1.25 కోట్ల నష్టం

జిల్లాలో శనివారం గాలివాన బీభత్సానికి విద్యుత్‌శాఖకు రూ. 1.25 కోట్ల నష్టం కలిగింది. 33 కేవీ స్తంభాలు ఐదు, 11 కేవీ స్తంభాలు 239, 225 ఎల్‌టీ స్తంభాలు నేలకొరిగాయి. అదేవిధంగా 15 కిలోమీటర్ల మేర 11 కేవీ లైన్, 48 కిలోమీటర్ల మేర ఎల్‌టీ లైన్, 17 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. నగరంలో ఎక్కువగా చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దాదాపు 150-200 ప్రాంతాల్లో విద్యుత్‌తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడటం వల్ల ఇబ్బందులు తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో ఎక్కువ నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. మరో వైపు కర్నూలు ఎస్ ఈ పి.ప్రద?పకుమార్ ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శనివారం అర్ధరాత్రి నుంచే మరమ్మతు పనులు చేపట్టారు. రేయింబవళ్లు లైన్లలో పనిచేస్తూ విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.

జిల్లాలో శనివారం గాలివాన బీభత్సానికి విద్యుత్‌శాఖకు రూ. 78.52 లక్షలు నష్టం కలిగింది. జిల్లా వ్యాప్తంగా 33 కేవీ స్తంభాలు ఐదు, 11 కేవీ స్తంభాలు 229, 11కేవీ ఫీడర్స్ 59, ఎల్‌టీ స్తంభాలు 239 నేలకొరిగాయి. అదేవిధంగా 15 కిలోమీటర్ల మేర 11 కేవీ లైన్, 13.5 కిలోమీటర్ల మేర ఎల్‌టీ లైన్, 17 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. నగరంలో ఎక్కువగా చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దాదాపు 150-200 ప్రాంతాల్లో విద్యుత్‌తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడటం వల్ల ఇబ్బందులు తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో ఎక్కువ నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. మరో వైపు కర్నూలు ఎస్‌ఈ పి.ప్రద?పకుమార్ ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శనివారం అర్ధరాత్రి నుంచే మరమ్మతు పనులు చేపట్టారు. రేయింబవళ్లు లైన్లలో పనిచేస్తూ విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని శ్రీనివాసనగర్‌లో 132 కేవీ విద్యుత్ లైన్ ఇళ్ల మధ్యలో ఉంది. ఆ లైన్ టవర్ టు టవర్ మధ్యలో విద్యుత్ తీగలు దెబ్బతిన్నాయి. గాలుల వేగానికి ఆ తీగలు తెగిపోయి ఉంటే భారీ ప్రమాదమే జరిగేది. ఉదయమే సగానికి పైగా తెగిపోయిన 132 కేవీ లైన్ తీగలను గుర్తించిన డీఈఈలు అదినారాయణ, జగదీశ్‌కుమార్, ఉశేనివలి, హాట్‌లైన్ సీఎఫ్‌ఎం సిబ్బంది సి.బసవయ్య, గంగరాజులు 12 గంటల పాటు శ్రమించి విద్యుత్ తీగలను పునరుద్ధరించారు.

ఉద్యోగనగర్‌లో అంధకారం వర్షం కారణంగా శనివారం సాయంత్రం 5 గంటలకు కరెంట్ పోగా ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు అధికారులు కరెంట్ ఇవ్వలేక పోయారని ఉద్యోగనగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఏఈ కార్యాలయం, లైన్‌మెన్‌లకు సమాచారం ఇచ్చినా సరిగా స్పందించలేదని ఆసహనం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు తాగడానికి మంచినీరు లేక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. సంబంధిత విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పగిడ్యాల మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఓ గొర్రెల కాపరి పిడుగుపాటుకు మృతిచెందాడు. నందికొట్కూరు పట్టణం వడ్డెపేట కాలనీకి చెందిన కందాల రాముడు(60) పగిడ్యాల మండలం సంగిరేణి పల్లె వద్ద గొర్రెలు మేపేందుకు వెళ్లాడు. అక్కడ పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంటేశ్వర్లు నివాళుర్పించారు. మృతుడి కుటుంబానికి రూ. 20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా మృతి చెందిన రాముడికి ముగ్గురు కుమారులు సంతానం. శనివారం అర్ధరాత్రి గాలివాన బీభత్సానికి కర్నూలు నగరం అతలాకుతలమైంది. ఈ క్రమంలో మున్సిపల్ యంత్రాంగం చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి. శిక్షణ నిమిత్తం హైదరాబాద్ పర్యటన ముగించుకుని వచ్చిన నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెల్లవారుజాము 4 గంటల నుంచే నగరంలో పర్యటించారు. తెల్లవారుజాము నుంచే అధికారులు సైతం క్లియరెన్స్ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతో అధికారులు, పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచి సాయంత్రం దాకా వీధుల్లో పర్యటించారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోకి వెళ్లి ముమ్మర చర్యలు చేపట్టారు. గంటల వ్యవధిలోనే చెట్ల తొలగింపును పూర్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు... మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రఘుతో కలసి రోడ్డుకు అడ్డుగా పడిన చెట్లను తొలగించడం విశేషం. ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర అత్యవసర పరిస్థితుల సమయాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యల్లో ఎప్పుడు యువత సేవాభావంతో ముందుండాలని కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండ అన్ని శాఖలతో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు రాజు, మునిస్వామి, రవి, రమేష్, హుస్సేన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జన గణనకు ఆటంకాలు

క్రైం కౌంటర్ న్యూస్ మే 26: జిల్లాలో కొనసాగుతున్న ఇళ్ల గణనలో గణకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి పెద్ద కొన్ని ప్రశ్నలకు సర్వేకు సంబంధించి జవాబు దాటేస్తుంటే మరికొన్ని చోట్ల డోర్ నెంబరు కలిగి శాశ్వతంగా, తాత్కాలికంగా మూతపడ్డ ఇళ్లతో సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఆ ఇళ్లల్లో నివాసముంటున్నారో లేదో అనే వివరాలు గ్రామీణ ప్రాంతాల్లో చెబుతున్నా మున్సిపల్ ప్రాంతాల్లో, చిత్తూరు నగరంలో మాత్రం తమకు తెలియదనే సమాధానం వస్తోంది. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లోని 13 మండలాల్లో ఇలాంటి సంకట పరిస్థితి అధికంగా ఉందని గణకులు వాపోతున్నారు. శాశ్వతంగా మూతపడ్డ ఇళ్లు 78,629.. తాత్కాలికంగా మూతపడ్డవి (డోర్ లాక్డ్) 5555 ఇళ్లున్నాయి. దీనివల్ల ఇళ్ల గణనలో చిత్తూరుజిల్లా వెనుకబడి పోతోంది. డోర్ నెంబర్లున్న ఇళ్ల పరిస్థితి ఇలాగుంటే డోర్ నెంబర్లు లేకుండా అక్కడక్కడా శివారులో వాటి గణన మరింత క్లిష్టంగా మారింది. ఈ క్రమంలో 30వ తేదీలోగా ఇళ్ల గణన ఎలా పూర్తి చేయాలనే దానిపై చర్చ జరుగుతోంది.

5,97,046 ఇళ్ల గణన పూర్తి

జిల్లాలో 28 మండలాలు, మూడు మున్సిపాలిటీలు, చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 5,87,827 ఇళ్లు ఉండగా.. ఆదివారం నాటికి 5,97,046 ఇళ్ల గణన పూర్తయింది. ఇందులో పలు సంవత్సరాలుగా కుటుంబ సభ్యులు నివాసాల్లేకుండా 84,184 ఇళ్లు ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. ఇందులో మున్సిపాలిటీలు.. కుప్పంలో 3980, పలమనేరులో 4086, నగరిలో 2658, మండలాలు.. వీకోటలో 3457, బంగారుపాళ్యంలో 3007, గంగవరంలో 2757 చొప్పున (గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో) 78,629, చిత్తూరు నగరంలో 5555 ఇళ్లున్నాయి. ఇక తాత్కాలికంగా మూతపడ్డ (డోర్ లాక్డ్) ఇళ్లు గ్రామీణ ప్రాంతాల్లో 4333, చిత్తూరు నగరంలో 1222 కలిపి 5555 ఉన్నాయి. జిల్లా సరిహద్దులోని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో నివసిస్తూ జిల్లాలో సైతం ఉంటూ పింఛన్లు, రేషన్ బియ్యం వంటి పథకాలను పొందేందుకు సమీపంలోని 13 మండలాల ప్రజలు వస్తుంటారని గుర్తించారు. వీరంతా ప్రతి నెలా 1-5 తేదీల మధ్య జిల్లాకు వచ్చి ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఇలాంటి వారిని గుర్తించి ఫోన్ ద్వారా వివరాలను సేకరించేందుకు గణకులు ప్రయత్నిస్తున్నారు

# ఆకాల వర్షాలతో నేలకొరిగిన పంటలు



క్రైం కౌంటర్ న్యూస్ మే 26: మండలంలోని జుమాలదిన్నె గ్రామంలో శనివారం కురిసిన అకాల వర్షానికి అపార నష్టం వాటి ల్లింది. ఈదురుగాలుల ధాటికి గ్రామంలో సుమారు 50కి పైగా విద్యుత్ స్తంభాలు, 6 భారీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. వీటితో పాటు 33కేవీ అండర్ గ్రౌండ్ కేబుల్ కిట్ కూడా దెబ్బతిం దని మండల విద్యుత్ శాఖ ఏఈ వీరేష్ తెలిపారు.

యుద్ధ ప్రాతిపదికన పనులు

విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోవడంతో జుమాలదిన్నె గ్రామంలో అంధకారం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఏఈ వీరేష్ తన సిబ్బందితో కలిసి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.

మంత్రాలయంలో గాలివాన బీభత్సం

మంత్రాలయం: మండలంలోని మాధవరం, చెట్నహళ్లి, సూగూరు, బూదూరు, వగరూరు, తిమ్మాపురం, మాల పల్లి, రచ్చుమర్రి గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించాయి. శనివారం రాత్రి ఉరుములు, గాలి, వానతో మూడుగంటలతో పాటు ఏకధాటిగా గాలి వాన కురిసింది. ఎండవేడిమి, ఉక్కపోతతో ఉన్న వాతావరణం చల్లబడింది. అయితే చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిగ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, వైర్లు తెగిపోవడంతో అంధకారం నెలకొంది. ఆదివారం విద్యుత్ అధికారులు మరమ్మతులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

నేలకూలిన చెట్లు విద్యుత్ స్తంభాలు

పెద్దకడబూరు: మండల కేంద్రంలో శనివారం గాలివాన బీభత్సం సృష్టించింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఎస్సీ కాలనీలో రాజు ఇంటి దగ్గరలో ఉన్న విద్యుత్ స్తంభం విరిగి ఇంటిపై నేలకూలింది. విద్యుత్ సరఫరా జరిగి ఉంటే తమ పరిస్థితి ఏమిటిని బాధితుడు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించామని, ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా అని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ స్తంభాన్ని తొలగించి వేరొకచోట ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కాలనీ వాసులు కోరారు.

విద్యుత్ శాఖకు భారీ నష్టం

కౌతాళం: మండలంలో శనివారం వీచిన ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్ శాఖకు భారీగా ఆస్తి నష్టం కలిగింది. ముఖ్యంగా మండలంలోని బంటకుంట, చిరుతాపల్లి, మల్లనహట్టి గ్రామాల్లో దాదాపు 50 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని మండల ఏఈ నరసన్న తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి విద్యుత్ శాఖ దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టారు. పూర్తిగా విరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఒకటి రెండు రోజుల్లో అన్ని చోట్ల పనులు ముగిస్తామన్నారు.

# నాడు నేడు వారిదే ఇష్టా రాజ్యం

క్రైం కౌంటర్ న్యూస్ మే 26 జిల్లాలో ఏపీ ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణలో 1,233 నిత్యావసర సరుకుల పంపిణీ దుకాణాలు ఉన్నాయి. 6.86 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 23 లక్షల మంది పేదలకు ఒక్కొక్కరికి ఐదు కిలోలు చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నారు. ప్రతి నెల దాదాపు 11 వేల మెట్రిక్ టన్నులు బియ్యం రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు. రేషన్ బియ్యం రూపంలో సుమారుగా నెలకు రూ. 50.60 కోట్లు చొప్పున ఏడాదికి రూ. 607 కోట్లు ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. ఆకలితో అలమటించే నిరుపేదలకు 'ఆహార భద్రత' కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ఏటా రూ.వేల కోట్ల ఆర్థిక భారాన్ని మోస్తూ ఉచిత, రాయితీ బియ్యం సరఫరా చేస్తున్నారు. పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కులకు కాసుల పంట పండిస్తోంది. నాడు వైసీపీ పాలకుల అండతో అక్రమార్కులు పెట్రేగిపోయారు. తామేమి తక్కువ కాదన్నట్లు కూటమి ప్రభుత్వంలోనూ బియ్యం అక్రమార్కులు ఇష్టారాజ్యంగా సరిహద్దులు దాటిస్తున్నారు. అయితే.. ప్రభుత్వాలతో పాటు ప్రజా ప్రతినిధులు మారారే తప్ప పలు నియోజకవర్గాల్లో అప్పుడు ఇప్పుడు బియ్యం డాన్లతో హవా సాగిపోతోంది. దొరికితే దొంగలు.. లేదంటే దొరల్లా మాఫియా చెలరేగిపోతుంటే, నామ మాత్రపు కేసులతో అధికారులు సరిపుచ్చుకుంటున్నారు. కంటికి కనిపించని మహా కుంభకోణం ఇది. కర్ణాటక నుంచి మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు, అక్కడి నుంచి వివిధ మద్యం తయారి పరిశ్రమలకు పేదల బియ్యం సరఫరా అవుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

నాడూ.. నేడూ వారిదే ఇష్టారాజ్యం

కర్నూలు కేంద్రంగా వైసీపీ హయాంలో చక్రం తిప్పిన బియ్యం డాన్ ఇప్పుడు కూడా హవా సాగిస్తున్నారు. బుధవారపేట, ఓల్డ్ టౌన్‌లో ఉంటున్న మరో ఇద్దరు బియ్యం అక్రమ రవాణాలో ఆరితేరిపోయారు. రేషన్ డీలర్లు, ఇంటింటి నుంచి బియ్యం సేకరించే దళారుల ద్వారా రేషన్ బియ్యం సేకరించి తుంగభద్ర నది దాటిస్తున్నారు. అక్కడి నుంచి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చేరుస్తున్నారు.



కర్నూలు, పాణ్యం, కోడుమూరు, నందికొట్కూరు నియోజకవర్గాల్లో ఆ డాన్‌దే హవా. కొందరు అధికారులు, కూటమి ముఖ్యనాయకులు కొందరు ఆ డాన్‌కు రెడ్ కార్పెట్ వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి నెల నాలుగు నియోజకవర్గాల నుంచి 75-100 లారీలు బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం.

పత్తికొండ మండలం హోసూరు కేంద్రంగా లేడీడాన్ ఒకరు బియ్యం అక్రమ రవాణాలో దూసుకుపోతున్నారు. వైసీపీ హయాంలోనూ, ఇప్పుడూ ఆ లేడీ డాన్‌దే హవా. డీలర్లు, ప్రత్యేకంగా నియమించుకున్న దళారుల ద్వారా సేకరించిన బియ్యం నెలనెల 10-15 లారీలు హోసూరు, మొలగవెల్లి, ఆలూరు, హాలహర్వి మీదుగా కర్ణాటక రాష్ట్రం బళ్లారికి తరలిస్తున్నారు. కూటమి నాయకులు అండతో లేడీడాన్ పెట్రేగిపోతుందనే ఆరోపణలు ఉన్నాయి.

ఆదోని కేంద్రంగా కూటమి నేతల అండతో బియ్యం మాఫియా సాగిస్తున్న బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేదెవరు..?



# గుర్రపు డెక్కతో కంపోస్టు తయారీ

క్రైం కౌంటర్ న్యూస్ మే 26: రాష్ట్రంలోని చెరువులు, కాలువలు, సరస్సులు తదితర జల వనరులను శుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వాటిలో పెరిగిన గుర్రపుడెక్క (హైసింత్)ను తొలగించి, దాన్ని కంపోస్టుగా మార్చనున్నారు. దీనిపై మున్సిపల్ శాఖ ఎస్‌ఓపీని విడుదల చేసింది. గుర్రపు డెక్క తొలగింపు బాధ్యతను పంచాయతీరాజ్, నీటి వనరుల శాఖ చేపడతాయి. తొలగించిన గుర్రపు డెక్కతో కంపోస్ట్, బయో ఫెర్టిలైజర్లు తయారు చేస్తారు.

# సినిమా



## ఇండస్ట్రీలో నాకు ఇష్టమైన హీరోయిన్ ఆమెనే..

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు హీరోగా దూసుపోయిన నటుడు సుమన్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశారు. కానీ ఆ తర్వాత నెమ్మదిగా గ్రాఫ్ తగ్గిపోయింది. ఆ తర్వాత కంటెంట్ ప్రాధాన్యతను బట్టి సహాయ నటుడిగా కనిపించి మెప్పించారు. బుల్లితెరపై పలు సీరియల్స్, వెండితెరపై వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన సినీ ప్రయాణం, ప్రాజెక్టులు, తన అభిమాన సహనటి గురించి చెప్పుకొచ్చారు. మంగళూరులో పుట్టి, చెన్నైలో విద్యనభ్యసించి, కోలీవుడ్‌లో అడుగుపెట్టి, టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. “కౌబాయ్”, “లవ్ బాయ్” , మార్షల్ ఆర్ట్స్‌తో “కరాటే బాయ్” వంటి విభిన్నమైన పాత్రలను పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. నిజాయితీ గల పోలీస్ అధికారిగా, వ్యవస్థ మీద పోరాటం చేసే నాయకుడిగా, అమాయకమైన బావమరిదిగా, అలాగే అన్నమయ్యను ఆశీర్వదించిన వెంకటేశ్వర స్వామిగా పలు మరపురాని పాత్రలతో సుమన్ అలరించారు.ప్రస్తుతం సుమన్ తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో చురుకుగా నటిస్తున్నారు. ఇటీవల ఒరియా చిత్రాల్లో కూడా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఒక ఒరియా చిత్రంలో తెలుగు , ఒరియా వెర్షన్లకు ఒకే పాత్రను పోషించే అవకాశం లభించిందని తెలిపారు. వివిధ భాషల్లో సంభాషణలను సులభంగా అర్థం చేసుకోవడానికి, వాటిని ఇంగ్లీష్ లో వ్రాసుకుంటానని ఆయన వెల్లడించారు. ముగ్గురు అందమైన నటీమణులలో తన బెస్ట్ కోస్టార్ ఎవరని అడిగినప్పుడు, సుమన్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తాను విజయశాంతితో, భానుప్రియతో ఎక్కువగా నటించినట్లు పేర్కొన్నారు. అయితే, తన అభిమాన సహనటి విజయశాంతి అని స్పష్టం చేశారు.వారిద్దరి మధ్య ఉన్న అద్భుతమైన కెమిస్ట్రీ, ఇద్దరూ తమ కెరీర్‌ను దాదాపు ఒకే సమయంలో ప్రారంభించడం,, “నేటి భారతం” చిత్రం ద్వారా స్టార్‌డమ్ సాధించడం వంటి కారణాలను సుమన్ ప్రస్తావించారు. వారి జోడీ విజయం వెనుక వారి నటన కీలకమని ఆయన అన్నారు. తనకు ఇష్టమైన పాటల గురించి మాట్లాడుతూ, “బావ బావమరిది” చిత్రం నుండి గజ్జగల్లు మన్నది, “20వ శతాబ్దం” చిత్రం నుండి అమ్మని మించిన దైవం ఉన్నదా, తన మొదటి చిత్రం “తరంగిణి” నుండి తరంగిణి ఓ తరంగిణి వంటి పాటలను తనకు ఇష్టమైన పాటలు అని అన్నారు పేర్కొన్నారు.



## ఇనుము అంత బలం.. ఆ సమస్యలుంటే ఇట్టే మాయం



మినప సున్నుండలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక సాంప్రదాయక, బలమైన, రుచికరమైన తీపి వంటకం.. మినప సున్నండల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. అందువల్ల ఇది పిల్లల పెరుగుదలకు ఒక అద్భుతమైన ఆహారంగా, పెద్దలకు ఎముకలను బలపరిచే చిరుతిండిగా ఉపయోగపడుతుంది. ఇది సులభంగా జీర్ణమవ్వడంతోపాటు.. అన్ని వయసుల వారికి బలాన్ని రోగనిరోధకశక్తిని మెరుగుపరచడంలో నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే.. మినపప్పును ఉపయోగించి సున్నుండలను సులభంగా తయారు చేసుకోవచ్చు.. మినపప్పు, బెల్లం, నెయ్యితో తయారయ్యే ఈ సున్నుండలు శరీరానికి ఎంతో శక్తిని, పోషకాలను అందిస్తాయి. ఇందులో వాడే నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. అలాగే.. బెల్లం శరీరానికి సహజమైన తీపిని, బలాన్ని ఇస్తుంది. చక్కెర బదులుగా బెల్లం వాడటం ఆరోగ్యానికి మరింత మంచిది.మినప సున్నుండలు తయారు చేసుకోవడం ఎలానో తెలుసుకోండి..

కావలసిన పదార్థాలు:

మినప గుళ్ళు: సరిపోయేంత

బెల్లం- మినప్పప్పు క్వాంటిటికీ సగానికి పైగా..

యాలకులు

పుట్నాల పప్పు: మినపప్పు క్వాంటిటికి పావువంతు..

నెయ్యి: సరిపోయేంతగా..

తయారీ విధానం:

ముందుగా, ఒక మందపాటి పాన్ తీసుకుని అందులో మినప గుళ్ళను వేయాలి. వీటిని తక్కువ మంటపై 10 నుండి 15 నిమిషాల పాటు కలుపుతూ వేయించుకోవాలి. మినప గుళ్ళు బంగారు రంగులోకి మారి, మంచి సువాసన వచ్చే వరకు వేయించాలి. వేయించేటప్పుడు నూనె వాడకూడదు, కేవలం పొడిగా వేయించుకోవాలి. మధ్య మధ్యలో కలుపుతూ చక్కగా వేయించడం వల్ల అవి క్రిస్పీగా తయారవుతాయి. పదిహేను నిమిషాల తర్వాత మినప గుళ్ళు చక్కగా వేగిన తర్వాత, స్టవ్ ఆపి వాటిని పూర్తిగా చల్లారనివ్వాలి.

చల్లారిన మినప గుళ్ళను ఒక మిక్సీ జార్ లోకి తీసుకోవాలి. వీటితో పాటు యాలకులు, పుట్నాల పప్పును కూడా వేయాలి. ఈ మిశ్రమాన్ని మెత్తటి పొడిలా గ్రైండ్ చేసుకోవాలి.

గ్రైండ్ చేసిన పొడిని ఒక పెద్ద గిన్నెలోకి మార్చుకోవాలి.

తర్వాత, తురిమిన బెల్లాన్ని మిక్సీ జార్ లో వేసి, కొంచెం మెత్తగా పొడి చేసుకోవాలి. (పూర్తిగా పొడి కాకపోయినా పర్వాలేదు, పిండితో కలిపినప్పుడు మెత్తబడుతుంది.) ఇప్పుడు, బెల్లం పొడిని మినప పిండి గిన్నెలో వేసి రెండింటినీ బాగా కలిసేలా చేతులతో కలపాలి. బెల్లం -- మినప పిండి మిశ్రమం పూర్తిగా కలిసిపోయేలా చూసుకోవాలి.

సున్నుండలు చుట్టడానికి, నెయ్యిని కరిగించి పక్కన పెట్టుకోవాలి. మినప పిండి మిశ్రమానికి కొద్దికొద్దిగా కరిగిన నెయ్యిని కలుపుతూ ఉండలు చుట్టాలి. పిండి గట్టిగా పట్టుకున్నప్పుడు ఉండగా మారేంత నెయ్యి వేయాలి. చిన్న చిన్న ఉండలుగా చుట్టి ఒక ప్లేట్ లో పెట్టుకోవాలి. ఈ సున్నుండలు గట్టిగా, చక్కటి ఆకారంలో వచ్చే వరకు నెయ్యిని తగినంత కలుపుతూ ఉండాలి.

ఈ విధంగా తయారు చేసిన మినప సున్నుండలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ ఉంచుకుంటే నెల రోజుల వరకు తాజాగా ఉంటాయి. ఇవి పండుగలకు, ప్రయాణాలకు లేదా సాధారణ సమయాలలో బలమైన స్నాక్ గా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

## రోహిణి కార్తెలో వంకాయ తింటే ఏమవుతుందో తెలుసా..?



తెలుగు రాష్ట్రాల్లో భానుడు అగ్నిగోళాన్ని తలపిస్తున్నాడు. “రోహిణి కార్తెలో రోళ్లు పగులుతాయి” అనే సామెతను నిజం చేస్తూ.. అత్యంత పవర్‌ఫుల్ రోహిణి కార్తె ఎండలు దేశాన్ని, ముఖ్యంగా ఏపీ, తెలంగాణలను వణికించడానికి సిద్ధమయ్యాయి. జ్యోతిష్య, ఆయుర్వేద శాస్త్రాల ప్రకారం.. ఈ సమయంలో సూర్యుడి కిరణాలు భూమిపై నిట్టనిలువుగా పడటం వల్ల మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌కు మించి నమోదయ్యే అవకాశం ఉంది. ఈ ఎండల్లో ఆరోగ్యంగా ఉండటానికి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం అత్యవసరం. అయితే ఈ రోహిణి కార్తె తొలినాళ్లలో ఒక కూరగాయను మాత్రం అస్సలు ముట్టుకోకూడదని ఆయుర్వేద నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదేంటో కాదు.. మనందరికీ ఇష్టమైన వంకాయ. రోహిణి కార్తెలో వంకాయను ఎందుకు నిషేధించారో ఇప్పుడు తెలుసుకుందాం..ఆయుర్వేదం ప్రకారం వంకాయ వేడి శరీరానికి శత్రువు

సాధారణంగా వంకాయతో రకరకాల వంటకాలు చేసుకుని ఇష్టంగా తింటాం. కానీ ఆయుర్వేద శాస్త్రం ప్రకారం వంకాయ అనేది తీవ్రమైన వేడి స్వభావం కలిగిన కూరగాయ. రోహిణి కార్తెలోని ఈ మొదటి తొమ్మిది రోజులలో వంకాయను మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల బాడీలో ఇంటర్నల్ హీట్ విపరీతంగా పెరిగిపోయి, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

వంకాయ తినడం వల్ల వచ్చే సమస్యలు ఇవే..

జీర్ణక్రియ అస్తవ్యస్తం: రోహిణి కార్తెలో వాతావరణంలో ఉండే అధిక వేడి వల్ల మన జీర్ణవ్యవస్థ ఇప్పటికే చాలా బలహీనపడుతుంది. ఈ టైంలో వేడి, బరువైన ఆహారమైన వంకాయను తింటే అది అరగడానికి చాలా సమయం పడుతుంది. దీనివల్ల అజీర్ణం, తీవ్రమైన ఎసిడిటీ, గుండెల్లో మంట, చంచలత్వం, వాంతులు అయ్యే ప్రమాదం ఉంది.చర్మ సమస్యలు: వంకాయలోని ఉష్ణ తత్వం వల్ల ఈ రోజుల్లో చర్మంపై దద్దుర్లు, వేడి గడ్డలు, చెమటకాయలు లేదా విపరీతమైన దురద వంటి అలర్జీ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

మరి ఈ రోజుల్లో ఏం తినాలి? ఏం తాగాలి?

ఎండల తీవ్రతను తట్టుకుని శరీరం చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉండాలంటే రోహిణి కార్తె ముగిసే వరకు తేలికైన, నీటి శాతం ఎక్కువ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు:

నీటి శాతం ఉన్న పండ్లు: పుచ్చకాయ, మస్క్ మిలన్, దోసకాయలను ఎక్కువగా తీసుకోవాలి.

చల్లని పానీయాలు: రోజుకు రెండు మూడు సార్లు నిమ్మరసం, పల్చటి మజ్జిగ లేదా లస్సీ తాగడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది.

సీజనల్ ఫ్రూట్స్: ఈ కాలంలో లభించే తాజా పండ్లను తీసుకోవడం వల్ల వడదెబ్బ తగలకుండా కాపాడుకోవచ్చు.


కూరగాయల్లో వంకాయ టేస్టే వేరైనా.. ఈ కార్తె ముగిసే వరకు దానికి కాస్త దూరంగా ఉండటమే మీ ఆరోగ్యానికి శ్రీరామరక్ష. సాధ్యమైనంత వరకు చలవచేసే ఆహార పదార్థాలు తింటూ సురక్షితంగా ఉండండి.

## టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్

ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్‌కు వచ్చేసింది. ధర్మశాల వేదికగా జరుగుతున్న తొలి క్వాలిఫైయర్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. మంచు ప్రభావం ఉండే అవకాశం ఉండటంతో ఛేజింగ్‌కే మొగ్గు చూపాడు గిల్. లీగ్ దశలో ఆర్సీబీ, గుజరాత్ రెండు జట్లు కూడా తలో 18 పాయింట్లు సాధించి సత్తా చాటాయి. అయితే, మెరుగైన నెట్ రన్ రేట్ ఉండటంతో రజత్ పాటిదార్ సేన టేబుల్ టాపర్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడిన జట్టుకు మరో అవకాశం ఉంటుంది (క్వాలిఫైయర్-2 ఆడాల్సి ఉంటుంది). ఈ సీజన్‌లో ఇప్పటికే రెండుసార్లు తలపడగా, రెండు జట్లు చెరో మ్యాచ్ గెలిచి సమానంగా ఉన్నాయి. దీంతో ఈ మూడో పోరులో ఎవరు పైచేయి సాధిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

ఆర్సీబీకి విరాట్ కోహ్లీ అనుభవం కొండంత అండగా నిలుస్తోంది. కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా సూపర్ ఫామ్‌లో ఉండి ఆర్సీబీ 200 పైచిలుకు స్కోర్లను అలవోకగా బాదేస్తోంది. మరోవైపు గుజరాత్ టీమ్‌లో శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్ వంటి స్టార్ బ్యాటర్లు ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ బ్యాటర్లు.. గుజరాత్ పేసర్లయిన సిరాజ్, రబడాలను ఎలా ఎదుర్కొంటారనేది కీలకం కానుంది. అలాగే ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ కుమార్ (పర్పుల్ క్యాప్ హోల్డర్) స్పెల్ కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ధర్మశాల పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది. పైగా బౌండరీలు చిన్నవి కావడంతో 220-250 పరుగులు చేసినా సేఫ్ కాదని ఆర్సీబీ కెప్టెన్ పాటిదార్ అభిప్రాయపడ్డారు. గాయం నుంచి కోలుకున్న ఫిలిప్ సాల్ట్ ఆర్సీబీ జట్టులోకి రావడం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. అటు రషీద్ ఖాన్ మాయాజాలాన్ని అడ్డుకోవడం ఆర్సీబీ మిడిల్ ఆర్డర్‌కు పెద్ద సవాలే. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్‌కు.. భారీ స్కోరు లక్ష్యంగా ఆర్సీబీ బ్యాటర్లు రెడీ అవుతున్నారు.

గుజరాత్ టైటాన్స్ ప్లేయింగ్ 11 : సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, నిషాంత్ సింధు, జాసన్ హోల్డర్, రషీద్




ఖాన్, కుల్వంత్ ఖేజ్రోలియా, కగిసో రబడ, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేయింగ్ 11 : వెంకటేష్ అయ్యర్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్ (కెప్టెన్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జాకబ్ డఫీ, జోష్ హాజిల్‌వుడ్, రసిఖ్ సలాం దార్.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.